## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 10 మే 2025 పేజీలు : 9 వెల : 2.00


## నేనే ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌కు వస్తా

## అక్కడే చర్చిద్దాం: సీఎం రేవంత్




తెలంగాణ రాజకీయాలను వేడెక్కిస్తున్న సవాళ్ల పర్వంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రాజెక్టులపై చర్చించేందుకు కేసీఆర్‌ను సభను రమ్మనే తాను సూచించానని, తానెవరికీ సవాళ్లు విసరలేదని అన్నారాయన.కృష్ణా, గోదావరి జలాలపై చర్చించేందుకు ప్రతిపక్ష నేత కేసీర్ అసెంబ్లీకి రావాలని.. ఆయన విలువైన సూచనలు, సలహాలు చేస్తే కచ్చితంగా పాటిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి.నేను మాటిస్తున్నా సభలో కేసీఆర్ గౌరవానికి ఎలాంటి భంగం కలగకుండా చూసుకుంటానన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అన్ని విషయాలు నిమ్మలంగా చర్చిద్దామన్నారు. ప్రజా భవన్?లో కృష్ణా, గోదావరి జలాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. పీపీటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు ఎక్కడికైనా వస్తానని కేటీఆర్ అంటున్నాడు. కేటీఆర్ ఎక్కడికి రావాల్సిన అవసరం లేదు. కేసీర్ ఆరోగ్యం బాగోలేదంటే మేమే ఎర్రవెల్లి ఫామ్ హౌస్?కి వస్తాం. ఎర్రవెల్లి ఫామ్ హౌస్?లో మాక్ అసెంబ్లీ ఏర్పాటు చేద్దాం. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ ప్రజాప్రతినిధుల సభకు అవసరమైతే నేను కూడా వస్తా. అంతేకానీ క్లబ్బులు, పబ్బులు అంటే మొదటి నుంచి మేం కొంచెం దూరం. దయచేసి నన్ను క్లబ్బుల, పబ్బులకు పిలవొద్దని అన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి రావాలి.రాష్ట్రాభివృద్ధికి సలహాలు ఇవ్వాలని కోరారు. కేసీఆర్ ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ సమావేశం పెడతామని.ఆయన అసెంబ్లీకి వస్తే ప్రభుత్వ చర్యలను వివరిస్తామని తెలిపారు. కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

## హైదరాబాద్ నగరంలో కల్తీ

## కల్లు ఘటన కలకలం



హైదరాబాద్ నగరంలో కల్తీ కల్లు ఘటన కలకలం రేపింది.. ఈ ఘటనలో మృతుల సంఖ్య రెండుకు చేరింది. కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనపై సర్కార్ సీరియస్ అయింది. మూడు కల్లు కాంపౌండ్లు సీజ్ చేసిన ఎక్సైజ్ పోలీసులు.ఐదుగురిని అరెస్ట్ చేసి విచారణ జరుపుతున్నారు. కూకట్‌పల్లి సర్దార్ పటేల్ నగర్, ఇంద్రహిల్స్, కె.పి.హెచ్.బి ఉషాముళ్లపూడి రోడ్డులోని కల్లు కాంపౌండ్‌లలోకల్లు తాగి దాదాపు 20మందికిపైగా అస్వస్థతకు గురయ్యారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సీతారాం అనే వ్యక్తి మృతి చెందాడు. గాంధీలో చికిత్స పొందుతూ.. స్వరూప అనే మహిళ చనిపోయింది. కల్తీ కల్లు ఘటనలో హైదర్‌నగర్‌లో మరో ఇద్దరికి అస్వస్థతగురయ్యారు. జగన్, లక్ష్మమ్మ అనే ఇద్దరికి వాంతులు, విరేచనాలవ్వడంతో ఆస్పత్రికి తరలించారు. నిమ్స్ ఆస్పత్రిలో కల్తీ కల్లు బాధితులను పరామర్శించారు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. ఘటన జరిగిన వెంటనే వేగంగా స్పందించి.. అందరినీ హాస్పిటల్స్‌కు తరలించామన్నారు. కల్తీ కల్లుతో 19మంది అస్వస్థతకు గురయ్యారని.. వారందరి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. వాస్తవానికి కల్లు అనగానే పల్లెటూళ్లు గుర్తుకొస్తాయి. తాటి, ఈత చెట్ల నుంచి వచ్చే కల్లు ప్రజలు తాగి ఆస్వాదిస్తుంటారు, కల్లుతాగితే మంచిదని కూడా కొంతమంది చెబుతుంటారు. పల్లెల్లో సరే.. పొట్టకూటి కోసం పట్టణాలకు వచ్చిన వారి కోసం నగరాల్లో కల్లు కాంపౌండ్లు వెలిశాయి. నగర శివారు ప్రాంతాల నుంచి కల్లు సేకరించి ఆయా ప్రాంతాల్లో విక్రయిస్తారు. అయితే కల్లు కాంపౌండ్ నిర్వాహకుల కాసుల కక్కుర్తి కల్తీ కల్లు దారుణాలకు కారణమవుతోంది. సాధారణంగా చెట్టు నుంచి తీసిన కల్లు మంచిది.. కానీ కృత్రిమంగా తయారు చేసిన, రసాయనాలు కలిపిన కల్లు ప్రజల ప్రాణాలను తీస్తున్నాయి.

## కరీంనగర్ లో పదవ తరగతి చదివే విద్యార్థులకు

# సైకిళ్లను పంపిణీ



కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో పదవ తరగతి చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. మొత్తం 20 వేల సైకిళ్లను స్వయంగా కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని దశల వారీగా పంపణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత కరీంనగర్ టౌన్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ సమాజానికి సేవ చేయాలనే మాలో ఎప్పటికప్పుడు స్ఫూర్తినింపిన నాయకుడు ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. వారి బాటలో నడుస్తూ మాకు చేతనైనంత సాయం చేస్తున్నాం, ఈ సైకిళ్ల పంపిణీ ఆలోచన ఇచ్చిందే జిల్లా కలెక్టర్ అన్నారు. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో బాలికలకు సైకిళ్లు ఇస్తే బాగుంటుందని కలెక్టర్ ప్రతిపాదించారు. ఆ ఆలోచనతోనే టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్లు పంపిణీ చేస్తున్నం అన్నారు.ఇవి ప్రభుత్వ నిధులు కావు. అట్లని నేను కోట్లు ఖర్చు పెట్టేంత సంపన్నుడిని కాదు. మా దగ్గరకు వచ్చిన కొందరు కార్పొరేట్ కంపెనీల యాజమానులను మీరు సంపాదించిన సొమ్ములో కొంత ఫండ్ కింద ఇవ్వాలని కోరితే వారు సానుకూలంగా స్పందించి ఆ నిధులు అందిస్తే వాటితో సైకిళ్లను కొని మీకు పంపిణీ చేస్తున్నా. నేను కూడా చిన్నప్పటి నుండి మీలాగే పేదరికంలో పెరిగిన. ఇక్కడే కాపువాడలో పుట్టి పెరిగిన. తినడానికి ఇబ్బంది పడ్డ. మా తల్లిదండ్రులు మమ్ముల్ని ఎంతో కష్టపడి చదివించారు. మీలాగే అనేక కష్టాలు పడ్డ. మీ అమ్మనాన్నల్లాగే మా అమ్మనాన్న కూడా వంట చేయడానికి, చదివించడానికి నానా కష్టాలు పడ్డవాళ్లే. కష్టపడి ఈ స్థాయికి వచ్చిన. కష్టాలు తెలిసిన వ్యక్తిని కాబట్టే మీరు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో రోల్ మోడల్ అన్నారు. ఒడిశా నుండి వచ్చి కష్టపడి పనిచేస్తూ మీ అందరికీ స్ఫూర్తిగా ఉన్నారు. పోలీస్ కమిషనర్ బీహార్ నుండి ఇక్కడికి వచ్చారు. ఆయన తండ్రి మిలటరీలో పనిచేశారు. క్రమశిక్షణతో ఎదిగి వచ్చారు. వీళ్లే కాదు.మహాత్మాగాంధీ, అంబేద్కర్, మోదీ కూడా పేదరికం నుండి ఎదిగిన వాళ్లే. ముఖ్యంగా అంబేద్కర్ ఎన్ని కష్టాలు అనుభవించారో, అంటరానితనాన్ని ఎదుర్కొన్నారే మాటల్లో చెప్పలేం. నామీద ఇంత అభిమానం కురిపిస్తున్న పిల్లల రుణం ఏ విధంగా తీర్చుకోవాలని నిరంతరం ఆలోచిస్తున్నా. మనస్ఫూర్తిగా నాకు చేతనైనంతా ఈ సమాజానికి, పిల్లలకు సేవ చేస్తున్నా. అందులో భాగంగానే ఈ సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి చేస్తా... నేను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తా. మోదీ కిట్స్ కూడా అందజేస్తా. ఇది నా హామీ.టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య...బండి సంజయ్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం మా అందరికీ ఆదర్శం. ఇతర ప్రజా ప్రతినిధులు కూడా స్ఫూర్తిగా తీసుకుని దేశవ్యాప్తంగా విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చయాలనే ఆలోచనను తీసుకొచ్చారు.



సిన్సియర్ గా చదువుకుంటే అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చనే విషయాన్ని గుర్తుంచుకోవాలి అన్నారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే విద్యార్థినీ, విద్యార్థులందరికీ 20 వేల సైకిళ్లను ఇవ్వడం గొప్ప విషయం. ఈ క్రెడిట్ అంతా కేంద్ర మంత్రిదే. పిల్లలకు మొదటి ఆస్తి సైకిల్. నాకు కూడా చిన్నప్పుడు సైకిలే నా ఆస్తి. ఆటోలు, బైకులు, కార్లపై స్కూల్ కు వెళ్లి ట్రాఫిక్ కు కారణం కంటే సైకిల్ పై స్కూల్ వెళ్లడమే మంచిది. దీనివల్ల ఎవరిపై ఆధారపడకుండా సమయానికి స్కూల్ కు వెళ్లి వచ్చే అవకాశముంది. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు సైకిల్ అలవాటు చేయాలి. తద్వారా ఫిజికల్ ఫిట్ నెస్ కూడా ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఒక్క మాటలో చెప్పాలంటే సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక సైకిల్. మీ అంతా బాగా చదివి టెన్త్ క్లాస్ ఫలితాల్లో అగ్రగామిగా నిలవాలి. అట్లాగే భవిష్యత్తులో బాగా చదువుకుని గొప్ప వాళ్లు కావాలని, సమాజంలో మంచి వ్యక్తులుగా రాణించాలని కోరుతున్నా అన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం...ఇది చాలా గ్రాండ్ ప్రోగ్రాం. భేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో కేంద్ర మంత్రి ప్రతిపాదన చేశారు. ఇంత తొందరగా కార్యరూపం దాల్చేలా చేయడం చాలా గొప్ప విషయం. మనస్ఫూర్తిగా కేంద్ర మంత్రికి అభినందనలు చెబుతున్నా. నాకు సైకిల్ చాలా ఇష్టం. నా ఇంటర్వ్యూలో కూడా ఈ అంశంపై మాట్లాడిన. సైకిల్ పై జాగ్రత్తగా వెళ్లాలి. లేకుంటే ప్రమాదాలు జరిగే ప్రమాదముంది. ఈ కార్యక్రమంలో టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్వినీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్లు, డి.శంకర్, సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, ఆర్డీవో, డీఈవోతోపాటు పలువురు అధికారులు హాజరయ్యారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## పాసింగ్ ఔట్ పరేడ్

### హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్



దేశంలోనే తెలంగాణ రవాణా శాఖ ఆదర్శంగా నిలిచేలా రవాణాశాఖ అధికారులు కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. హిమాయత్‌సాగర్‌లోని రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న 96 మంది ఏఎంవీఐల పాసింగ్ ఔట్ పరేడ్ నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన అభ్యర్థులకు అవార్డులను ప్రదానం చేశారు. మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రవాణా శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని, ప్రమాదాల నివారణకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సిబ్బంది పని చేయాల్సిన అవసరం ఉందని సూచించారు.

## మంచి మాట

ఏదయినా మనం చూసే విధానంలోనే ఉంటుంది మంచి మనసుతో చూస్తే మంచి కనబడుతుంది చెడు మనసుతో చూస్తే చెడు కనబడుతుంది దృష్టిలోపం ఉంటే సరిచేసుకోవచ్చు మనసులో లోపం ఉంటే సరి చేసుకోలేం

# మహిళలు లైంగిక దాడులను ఎదిరించాలి



**–షీ టీమ్స్ జహీరాబాద్ డివిజన్...**

**జహీరాబాద్, జులై 9 (మన వార్త):** మహిళలు లైంగిక దాడులను ఎదిరించి తిప్పికొట్టాలని షీ టీమ్స్ జహీరాబాద్ సబ్ డివిజన్ హెడ్ కానిస్టేబుల్ నజీరోద్దిన్, కానిస్టేబుల్ గౌతమి విద్యార్థినీలకు సూచించారు. సంగారెడ్డి జిల్లా ఎస్పి పారితోష్ పంకజ్ ఆదేశాల మేరకు జహీరాబాద్ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ లు మాట్లాడుతూ మహిళలపై జరిగే నేరాలు, లైంగిక దాడులు, గృహ హింస, ఈవి టీజింగ్, మహిళల అక్రమ రవాణా, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, డ్రగ్స్ పట్ల ఎదురయ్యే సమస్యల పై అవగాహన కల్పించారు. ఫోన్ ఆన్ లైన్ ద్వారా ఎన్నో మోసాలు జరుగుతున్నాయని, గల్లీ లలో మహిళల పట్ల వెకిలి చేష్టలు, ఫోన్ బెట్టింగులు, ఆన్ లైన్ లోన్ మోసాల ద్వారా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలను, ప్రేమ పేరుతో కానీ, ఇతరత్రా ఆశలు చూపి మోసం చేసే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మహిళల రక్షణకు ఏ సమయంలో నైనా షీటీం అందుబాటులో ఉంటుందని, తెలియని ఫోన్ నంబర్ నుండి మెసేజ్ లు వస్తే, స్పందించకూడదని, అవగాహన లేని ఫోన్ యాప్ లను తెరువకూడదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాబర్ట్ లింకన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం ధర్నా ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరించిన నాయకులు



**మల్కాజ్గిరి జిల్లా జూలై 9 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** కార్మికుల హక్కులను పరిరక్షించాలని, వేతనాలు పెంచాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ అల్వాల్‌లో నిర్వహించిన ధర్నా కార్యక్రమం ఉద్వేగభరితంగా కొనసాగింది. ఈ ధర్నాకు జి. మహేందర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. ముఖ్యంగా అల్వాల్ పట్టణ జిహెచ్ఎంసి అధ్యక్షుడు సయ్యద్ కౌసర్, మున్సిపల్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీఐ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బి. నరేందర్, జిల్లా కోశాధికారి జే. తిరుపతి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డి.ఎన్. శేఖర్, సిపిఐ అల్వాల్ పట్టణ కార్యదర్శి అమరావతి బాబు, కే. సహదేవ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షురాలు సిహెచ్ తులసి, డి. జంగయ్య, వై. వెంకటేష్ తదితరులు కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్మిక హక్కులు ప్రాథమికమైనవని, వాటిని తక్కువచేయడం తగదని నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు ఎస్ఎఫ్ఏలు %–% జి. గణేష్, వెంకటరామిరెడ్డి, కే. శ్రీనివాసరావు, ఆర్. గురు రాజ్, ఏ. నరసింహ, కే. సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. తమ సమస్యలపై తక్షణమే స్పందించకపోతే మరింత ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## కార్మికుల హక్కులు చట్టాలను కాపాడుకోవటం కోసం కార్మిక వర్గం ఆందోళన పోరాటాలు




**–కీసర సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ – ప్రదర్శన – మానవహారం...**

**కీసర జూలై 09 (మన వార్త ప్రతినిధి)**

మేడ్చల్ జిల్లా సార్వత్రిక సమ్మె సందర్భంగా కీసర మండల పరిధిలోని దమ్మాయిగూడ మున్సిపల్ ఆఫీసు నుండి దుబాయ్ బిల్డింగ్ వరకు భారీ కార్మిక ర్యాలీ నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా సిఐటియు జిల్లా కమిటీ నాయకులు బంగారు నర్సింగరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 282ను ఉపసంహరించుకోవాలి. చట్టాలు సక్రమంగా అమలు చేయాలి. కార్మిక హక్కులను కాపాడాలి. కార్మికుల కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలి. కాంట్రాక్ట్,అవుట్సోర్సింగ్ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలి. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 5వ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వినోద హాజరై కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. కార్మికులు పోరాటం చేసే సాధించుకున్న హక్కులను నేటి పాలకులు హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను హక్కులను కాపాడుకోవడం కోసం కార్మిక వర్గం ఆందోళన పోరాటాలు నిర్వహించాలన్నారు. జవహర్ నగర్ సిపిఎం పార్టీ నాయకులు శివన్నారాయణ, బాలు మరియు దమ్మైగూడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎడ్ల రాములు, సిహెచ్. కృష్ణ , కే. రవి, డి.కృష్ణ , వి. మల్లేష్కి, హెచ్. బాలమ్మ, ఈ. బాలేష్, ఎం. లింగమని, ఏం. కిష్టమ్మ, ఎం. రాములమ్మ, జి. లక్ష్మి, జి. వెంకటేశ్, బి. వెంకటేష్, కే. రాజు, బి. సాయికుమార్ , యం. బాబు, రాజేశ్వరి, ఏన్. శారద. కే. అశ్విని, ఈ. దేవేందర్, సిహెచ్. మహేష్, ఏ. భారతి, కే. సుధాకర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులతోపాటు 120 మంది మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# ముంగి లో స్వతంత్ర అభ్యర్థి విజయ ఢంకా



**జహీరాబాద్, జులై 9 (మన వార్త):** జహీరాబాద్ డివిజన్ పరిది లో గల ముంగి ఇంజినీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో జరిగిన కార్మిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి యం గోవర్ధన్ గెలుపొందారు. బుధవారం జరిగిన యాక్టీవ్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల్లో బియంఎస్ అభ్యర్థికి 15 ఓట్లు రాగా, స్వతంత్ర అభ్యర్థి యం గోవర్ధన్ కు 47 ఓట్లు వచ్చాయి. 32 ఓట్ల ఆధిక్యంతో గోవర్ధన్ విజయ ఢంకా మోగించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. కార్మికులకు చెందాల్సిన హక్కులను కాపాడటంలో నిస్వార్థంగా పని చేస్తానని, యాజమాన్యం ఆశ చూపే ప్రలోభాలకు లొంగనని ప్రతిజ్ఞ చేశారు. కార్మిక హక్కులను తన గెలుపునకు తీవ్రంగా కృషి చేసిన సీనియర్ కార్మిక నాయకులు యండి ఇస్మాయిల్ కు, కార్మికులకు, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మిక సమ్మెతో కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లను రద్దు చేయాలి



**–సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసిన కార్మికులకు అభినందనలు తెలియజేసిన ఏఐటీయూసీ నాయకులు....**

**–సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలియజేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 8( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం దేశవ్యాప్తంగా జరుగుతున్న కోట్లాదిమంది కార్మికుల సంఘటిత పోరాటాన్ని,సార్వత్రిక సమ్మె తో నైనా కేంద్ర ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు పరచాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి కార్యదర్శి షేక్. షాబిర్ పాష డిమాండ్ చేశారు. బుధవారం నాడు దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో భాగంగా సింగరేణి కొత్తగూడెం ఇల్లందు బంగ్లోస్ వద్ద సమ్మెలో భాగంగా ఆందోళన చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వద్దకు వచ్చి మద్దతు తెలియజేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో స్వాతంత్రానికి ముందు నుండి కార్మిక వర్గం అనేక పోరాటాలను చేసి నిర్బంధాలను అనుభవించి ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ లను తీసుకురావడం సహించరానిదని అన్నారు. శ్రామిక వర్గం దేశానికి సంపాదన సృష్టించే వర్గం అని,కార్మికుడు కన్న ఎర్ర చేస్తే సర్వస్వం ఉత్పత్తి, సంపద ఆగిపోతుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం బడా పెట్టుబడుదారులకు సంపదను కూడబెట్టే పనిలో ఉన్నదని విమర్శించారు. ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేటుపరం చేసే దానిలో భాగంగా సింగరేణి బావులను పెట్టుబడుదారులకు వేలం పాటల ద్వారా అప్పజెప్పడం మానుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున పోరాటాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం 26 వేలకు తగ్గకుండా ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత,ఈ ఎస్ ఐ తదితర సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణ ఫర్ లు మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెలో కార్పొరేట్ లో అన్ని విభాగాల నుండి వందలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెలో పాల్గొన్నా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సిపిఐ నాయకులు బాగం మాధవరావు, ఏఐటీయూసీ నాయకులు జి రంజిత్,కృష్ణమూర్తి, ఆదిలక్ష్మి,కళ్యాణ్, మాధవి,మణెమ్మ,రాజు, రాజేష్,లక్ పతి,మల్లేష్, వెంకటేశ్వర్లు,రాము, శేఖర్, అన్వర్,విష్ణు,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మేకల నట్టల మందులు,సోలు టీకాలు గాలికుంటి వ్యాధి టీకాలు మందులు పశువుల హాస్పిటల్ సరఫరా చేయాలి



**–జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు డిమాండ్స్...**

**–సుజాతనగర్ మండల పశువువైద్య అధికారిని కి వినతి పత్రం అందజేశారు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 9 (మనవార్త ప్రతినిధి)**

సుజాతనగర్ జిఎంపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సుజాతనగర్ పశువువైద్య అధికారిని వినతి పత్రం అందజేశారు జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు మాట్లాడుతూ మండలంలో పశువుల హాస్పిటల్ లో గొర్రెల మేకలకు నట్టల మందులు సోలు టీకాలు గాలికుంటి వ్యాధి టీకాలు రాక సుమారు గా మూడు సంవత్సరాలుగావస్తున్న మందులు సరఫరా చేయట్లేదని గొర్రె కాపరులు మందులు షాపులు చూట్టూ తిరుగుతున్నారు ఇబ్బందులు అని తక్షణమే ప్రభుత్వం నట్టల మందులు సొల్లు టీకాలు గాలికుంటి వ్యాధి టీకాలు పశువుల హాస్పిటల్స్ కి సరఫరా చేయాలి ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జీఎంపీస్ జిల్లా సహాయ కార్యదర్శి బచ్చలికూర శ్రీనివాస్ రైతు సంఘం రాష్ట్ర నల్లగొపు పుల్లయ్య చేతుల సుందర్ వీర్ల సత్యం ఏనూకుర్తి వీరయ్య జక్కుల రాజు కట్టబోయిన లింగయ్య నర్సింగ్ శ్రీను కసనబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## బోనాల మహోత్సవంలో అమ్మవారిని దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు



**వేములవాడ , జూలై 09 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ లో గల్లీ మైసమ్మ బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నియోజక వర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహ రావు బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పార్టీ రూరల్ మండలం అధ్యక్షులు గోస్కుల రవి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థం రాజు, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, ముద్రకోల వెంకన్న, సిరిగిరి చందు కొండ నర్సయ్య,నీలం శేఖర్, మాజీ కోప్షన్ సభ్యులు నీరటి మల్లేశం, మరియు నరాల దేవేందర్,నవీన్,గణేష్,సందీప్,శశి,మహేష్,విజయ్ యాదవ్ రఘు,ప్రమోద్ తదితరులు. అనంతరం నిర్వాహకులు వీరికి ఆత్మీయ సన్మానం చేశారు.

# ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



**జైనూర్, జూలై 9 ( మన వార్త )** ప్రతినిధి పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మరియు గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) జన్మదిన వేడుకలను జైనూర్ లో ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసి అంచెలంచెలుగా రాజకీయ రంగంలో రాణిస్తూ పేదల పక్షపాతిగా నిలిచి పోయారని చేశారు. మహిళ సాధికారత కోసం సీతక్క చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పంద్ర షెక్కు, ఆత్రం భుజంగరావు, సీనియర్ నాయకులు మెస్రం అంబాజీ, ఆత్రం శంకర్ రాజా,, కనక గంగారం, షేక్ హైదర్ ,మాజీ కో ఆప్షన్ సభ్యుడు అఫ్రోజ్, అబ్బు, రహీమ్, తుమ్రం కొటేష్, యాదవ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని



**–దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు కున్సోత్ ధర్మ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 9 (మనవార్త ప్రతినిధి)**

సుజాతనగర్ మండలంలో కదం తొక్కిన కార్మిక వర్గం సుజాతనగర్ సిఐటియు ఆఫీసు నుండి సెంటర్ వరకు భారీ ర్యాలీ మోడీ ప్రభుత్వం గద్దె దిగాలి అనే నినందించిన కార్మిక వర్గం సమ్మె లో కార్మికు ర్యాలీ చింతలపూడి సత్యం భవనం నుండి ర్యాలీగా సుజాతనగర్ మండల కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం సిఐటియు మండల కార్యదర్శి గుగులోత్ జగన్ అధ్యక్షతన జరిగిన సభలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు కున్సోత్ ధర్మ మాట్లాడుతూ అతి తక్కువ మెజార్టీతో గద్దెనెక్కినటువంటి బిజెపి ప్రభుత్వం చాలా దుర్మార్గంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలు కార్మికులకు పెను ప్రమాదంగా మారినటువంటి నాలుగు లేబర్ కోడిని తీసుకొచ్చిందని దీనివలన కార్మికులకు సమ్మె చేసే హక్కు సంఘం పెట్టుకొని హక్కు లేకుండా తిరిగి బ్రిటిష్ పాలన తీసుకొచ్చే విధంగా కార్మిక చట్టాలు ఉన్నాయని కార్మిక చట్టాలను కాలరాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కారు చౌకగా ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పజెప్తున్నారని రైతులకు యూరియా దొరక్క అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మాయమాటలు చెప్పినటువంటి మోడీ ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలను ఊడ కొడుతున్నారు ఫాసిస్టు తరహా పాలన చేస్తూన్నాడు ప్రశ్నించిన వారిని ఈడి సిఐడి సిబిఐ తో కేసులు పెట్టి అక్రమ కేసులు పెట్టి జైలుపాలు చేస్తున్నారని ఆపరేషన్ కగారి పేరుతో మావోయిస్టులను ఎరువేస్తున్నారని నాలుగు లక్షల ఎకరాలు అడివి అక్రమ మైనింగ్ ను అదాని అంబానీకి కట్ట పెట్టాలని అమాయక గిరిజనులను అడవి నుంచి మావోయిస్టు లు చర్చలకు వస్తానన్న చర్చలకు పోకుండా ప్రభుత్వం ఫాసిస్టు తరహా విధానాలను అవలంబిస్తూ మోడీ విధానాలు ఉన్నాయని కార్మిక వర్గం కథన రంగానికి సిద్ధమై మోడీ ప్రభుత్వం గద్దదీగే వరకు పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వీర్ల రమేష్ జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గండమాల భాస్కర్ సోలం నాగరత్నమ్మ బచ్చలికూర శ్రీనివాస్ చింతల శ్రీనివాసరావు నల్లగొపు పుల్లయ్య హమలి నాయకులు వీర్ల మల్లేష్ సట్టు నరసింహారావు ఎస్ కే బాబా కాసు శ్రీనివాస్ రెడ్డి పూణెం శంకర్ మూడో కాంతారావు వజ్జ నాగమణి బత్తుల శశికళ కసనబోయిన పద్మ తోట్ళ జయమ్మ సాదుల నర్సింహారావు డెగ భాస్కర్ సిరిసిరి భాస్కర్ వీర్ల సత్యం బాలు వెంకటేశ్వర్లు భూక్యా శంకర్ బాణోత్ జ్యోధిరామ్ మద్దెబోయిన గోవర్ధన్ కొమరె రెడ్డి పాండవుల సత్యనారాయణ లిక్కి నాగరాజు నల్లగొర్ల రమేష్ ఉగ్గం మూర్తి తీట్ల వరయ్య తంబళ్ళ స్వామిదాస్ గౌరింట్ల ప్రభాకర్ పగడాల లక్ష్మణ్ కాకటి ఆంద్రయ్య కాకటి రామకృష్ణ కాకటి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు

## పలు చోరీలకు పాల్పడిన దొంగలు తాళాలు వేసి న ఇల్లులే లక్ష్యంగా



**-బంగారం వెండి డబ్బులు దొంగిలించిన దొంగలను అరెస్టు చేసిన సుజాతనగర్ ఎస్సై ఎం రమాదేవి...**

**-దొంగలు వివరాలు తెలియ పరచిన కొత్త గూడెం డిఎస్పి అబ్దుల్ రెహ్మాన్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 9 (మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా: సుజాత నగర్ మండలం స్థానిక పోలీస్ స్టేషన్ లో దొంగల వివరాలను తెలియపరిచిన కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహ్మాన్ వరుస దొంగతనాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలు మండలాల్లో పలు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడి బంగారం వెండి నగదులను దొంగిలించిన దొంగను అరెస్ట్ చేసిన సుజాతనగర్ పోలీస్అఖిల్ ర్/ఓ మోతే బూర్గంపాడు మండలం సూర్యప్రకాష్ ర్/ఓ మణుగూరు ముద్దాయి ధారుక్ బాబా (చోటు) చిన్నప్పటి నుండి స్నేహితులతో త్రాగుడుకు జల్సాలకు అలవాటు పడి వాటికి సరిపడా డబ్బులు లేకపోవడంతో సుమారుగా 10 సంవత్సరాల నుంచి దొంగతనం చేయడానికి అలవాటు పడ్డాడు గతంలో భద్రాచలం పాల్వంచ ఏరియాలో పలు దొంగతనాలు చేయగా అట్టి కేసుల్లో భద్రాచలం పోలీసు వారు అరెస్టు చేసి రిమాండ్ చేయగా కొన్ని నెలలపాటు జైలు లో ఉండి వచ్చినాడు ఇలా జైలుకు వెళ్లి వచ్చిన ప్రతిసారి మరల దొంగతనాలు చేస్తుండేవాడు అలా జైలు నుంచి విడుదలైన తర్వాత ధారుక్ బాబా బూర్గంపాడు మండలం మోతే కు చెందిన తన స్నేహితుడు అఖిల్ తో కలసి సుజాతనగర్ లో ఒక దొంగతనం మణుగూరుకు చెందిన మరొక స్నేహితుడు సూర్యప్రకాష్ తో కలసి బూర్గంపాడులో ఒక దొంగతనం ఏటపాకకుకు చెందిన పేరాల నరసింహరావు భద్రాచలం కు చెందిన అల్లాడ రవీందర్ ఖమ్మం కు చెందిన ఎండ్ మథిన్ తో కలిసి భద్రాచలం లో రెండు దొంగతనాలు చేశాడు ఇవే కాకుండా ధారుఖ్ బాబా ఒక్కడే భద్రాచలం 01బూర్గంపాడు 03మణుగూరు 02 అశ్వాపురం 01 చర్ల 01లక్ష్మీదేవిపల్లి 01 మరియు సుజాతనగర్ 02 మొత్తం 14 దొంగతనాలు చేసి బంగారం వెండి వస్తువులు నగదు లను దొంగిలించినాడు ఇట్టి దొంగతనాలలో దొరికిన డబ్బులో కొంత దొంగతనాలు చేయడంలో తోడుగా పచ్చిన అఖిల్ సూర్యప్రకాష్ లకు ఇచ్చినాడు కొన్నింటిని తన స్నేహితుడైన భద్రాచలంకు చెందిన నల్లమటి సాయిరామ్ (బుసి) అనే వ్యక్తికి ఇచ్చి అమ్మమని ఇవ్వడం జరిగింది కొన్ని బంగారు వెండి వస్తువులను భద్రాచలం లో బంగారపు షాపు యజమానులు వల్లే విజయరావు గొర్ల శ్రీనులకు అమ్మడం జరిగింది దొంగతనాల్లో దొరికిన డబ్బును కొన్ని బంగారం వెండి వస్తువులను గుర్తు తెలియని వారికి అమ్మగా వచ్చిన డబ్బులను తన జల్సాలకు వాడుకున్నాడు మిగిలిన వాటిని నిన్న ఖమ్మం లో అమ్మడానికి ధారుఖ్ బాబా సాయిరామ్ తో కలిసి తన మోటార్ సైకిల్ పై వెళు తుండగా సుజాతనగర్ పోలీస్ వారు వాహన తనిఖీలు చేస్తూ పట్టుకొని వారి వద్ద నుండి ఒక మోటార్ సైకిల్ ఒక మొబైలు ఫోన్ దొంగతనం చేయడం కోసం ఉపయోగించిన ఇనుపరాడ్ రెండు స్క్రూ డ్రైవర్స్ బంగారు వెండి వస్తువులను స్వాధీనము చేసుకొనైనధి అనంతరం ధారఖ్ బాబా వద్ద బంగారు వెండి వస్తువులు కొన్న బంగారపు షాపు యజమాని వల్లే విజయరావు ను కూడా అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి కూడా బంగారం వెండి వస్తువులు స్వాదీనం చేస్కోవడం జరిగింది మొత్తం ముగ్గురి వద్ద నుండి నుండి 360 గ్రాముల బంగారం 1020 గ్రాముల వెండివస్తువులు స్వాదీనం చేస్కోవడం జరిగింది. ఈ కేసులను చేదించి, ముద్దాయిలను పట్టుకోవడంలో దొంగలించిన బంగారం వెండి వస్తువులను రికవరీ చేయడంలో సహకరించిన సిసిఎస్ సీఐ రమాకాంత్ ఎస్సై ప్రవీణ్ రామారావుఅలాగే వారి సిబ్బంది క్లూస్ టీం సీఐ అశోక్ కుమార్ వారి సిబ్బందిని ఈ కేసులను పర్యవేక్షించిన కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ చుంచుపల్లి సీఐ ఆర్ వెంకటేశ్వర్లు కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సుజాతనగర్ ఎస్సై ఎంరమాదేవి ని వారి సిబ్బందిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు.

## చేప పిల్లలు వద్దు నగదు బదిలీ ఇవ్వాలి...




**దేవరకద్ర,జులై09(మన వార్త ప్రతినిధి)**

వనపర్తి జిల్లా మదనాపురం మండలం అజ్జకోల్లు గ్రామం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి అజ్జకొల్లు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చేప పిల్లలు వద్దు నగదు బదులు చేయాలని సీఎం కి రిజిస్టర్ పోస్టు పోస్ట్ చేయడం జరిగిందని వనపర్తి జిల్లా మత్స్య కారుల మత్స్య కార్మికుల సంఘం జిల్లా కమిటీ సభ్యుడు మొగిలి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కార్మికులు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీలో కాంట్రాక్టర్లు, అవకతవకలకు పాల్పడి నాసిరకమైన చేప పిల్లలను సరఫరా చేయడం వల్ల జిల్లాలోని మత్స్యకారులు,తీవ్రంగా నష్టపోతున్నారని కోరారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి టెండర్ల ద్వారా చేప పిల్లల పంపిణీ ని కాంట్రాక్టర్లకు అప్పగించడంతో మత్స్యకారులు తమ జీవనోపాధిని కోల్పోతున్నారు.ప్రస్తుత తరుణంలో చెరువులలోకి నీరు వచ్చి చేరుతుందని,ప్రభుత్వం వెంటనే జిల్లాలోని మత్స్య కారుల సహకార సంఘం ఖాతాల్లో నగదు డబ్బులు జమ చేయాలని తెలియజేశారు.జూలై మాసంలో చేప పిల్లలను తెచ్చుకుని చెరువులలో వదులుకున్నట్లయితే చేపలు బాగా పెరిగి తూకం వస్తాయని,అందువల్ల మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు. ఇప్పటికే చాలా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు నగదు డబ్బులు ఇవ్వాలని కోరుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి కి లేఖలు రాయడం జరిగిందని సూచించారు.కావున మత్స్య శాఖ మంత్రి తగు చర్యలు తీసుకొని మత్స్యకారుల ఖాతాల్లో నగదు డబ్బులు జమ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అజ్జకొల్లు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు.. టీ. సత్యనారాయణ,జి. బాలకృష్ణ, జె.రాజకుమార్, జె.పరమేష్,కె. మొగిలన్న,కె.శివ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లు రద్దు చేయకపోతే ఉద్యమం ఉధృతం




**-లేబర్ కోడ్ల వంత పాడేందుకే 10 గంటల పని విధానం...**

**జహీరాబాద్, జులై 9 (మన వార్త):** కార్మికుల శ్రమను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చారని సీఐటీయు జిల్లా కార్యదర్శి జి సాయిలు విమర్శించారు. కార్మికుల దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో భారీ శోభయాత్ర నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ముట్టడించి బైఠాయించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ కార్మిక వర్గాన్ని బానిసలు చేసేలా కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని హెచ్చరించారు. పెట్టుబడిదారు లపై ఒత్తిడి తేవడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచే విధంగా కార్మిక లోకం కదం తొక్కిందన్నారు. లేబర్ కోడ్లు అమలైతే దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారాల్సి వస్తుందని, కార్మికులకు యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కును కాలరాయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కార్మికులకు, ప్రజలకు మోదీ ప్రభుత్వం వ్యతిరేకంగా పని చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లేబర్ కోడ్ల అమలులో భాగంగానే రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 10 గంటల పని విధానాన్ని 8 గంటలకు తగ్గించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ బంద్ ను కొత్తగూడెం సింగరేణి బొగ్గు గనుల్లో




**-విజయవంతం...కాపు కృష్ణ (టీబీజీక్స్ గెన్ ఎస్ ఇ సి ) కూసన వీర భద్రం (టీబీజీక్స్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్)...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 9 (మనవార్త ప్రతినిధి )**

బుధవారం(9-7-2025) దేశవ్యాపిత సార్వత్రిక కార్మిక సంఘాల సమ్మెలో భాగంగా సింగరేణి బొగ్గు గనుల కొత్తగూడెం జియం ఆఫీసు వద్ద సమ్మెలో భాగంగా ఆందోళన చేస్తున్న కార్మికులకు మద్దతు తెలియజేసి టీబీజీక్స్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ టీబీజీక్స్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీర భద్రం మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందు నుండి ఎన్నో పోరాటాలు త్యాగాలు ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్ చట్టాలను తీసుకురావటం అత్యంత హేయమైన చర్య, సహించరానిదని తెలిపారు. 10 గంటల పని విధానాన్ని తప్పు పట్టారు కార్మికుల హక్కులను కాలరాసే ఈ లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని,దేశ నిర్మాణంలో కార్మికుల పాత్ర అమోఘం వారి న్యాయమైన డిమాండ్లకు అన్నీ సంఘటిత కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు మద్దతు తెలుపుతున్నాయని టీబీజీక్స్ యూనియన్ 5ఇలియాజేసింది. ఈ కార్యక్రమములో ఐ ఎన్ టి యు సి రజాక్,చిలక రాజయ్య,అశోక్, గడపా రాజయ్య మరియు కార్మికులు పాల్గొన్నారు

## నిరుపేద రోగికి ఉచితంగా అరుదైన అయోటిక్ శస్త్ర చికిత్స



**-10 గంటల పాటు శ్రమించిన ఆసుపత్రి వైద్యులు...**

**గజ్వేల్ జూలై 09 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్ధిపేట జిల్లా లక్ష్మక్కపల్లి ఆర్వీఎం ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో బుధవారం నిష్ణాతులైన వైద్య బృందం నిర్వహించిన అరుదైన అయోటిక్ శస్త్ర చికిత్స విజయవంతమైంది. మహబూబాద్ జిల్లా, కొత్తగూడ మండలం, పోగులపల్లి గ్రామానికి చెందిన బోనగిరి యాకయ్య(52) దీర్ఘకాలంగా చిన్నప్రేగు, కిడ్నీలు, రెండు కాళ్లకు గుండె నుండి వచ్చే రక్త నాళాలు బిగుసుకొని రక్తప్రసరణ నిలిచిపోయింది. ఈ క్రమంలో రోగి యాకయ్య వివిధ ప్రాంతాలలోని ప్రముఖ ఆసుపత్రులు, వైద్యులను సంప్రదించినప్పటికీ ఫలితం లేకపోగా, చివరకు ఆర్వీఎం ఆసుపత్రి వైద్యులను ఆశ్రయించాడు. దీంతో వైద్యులు వివిధ రకాల పరీక్షలు నిర్వహించగా, ఆసుపత్రి యాజమాన్యం అధునాతన వైద్యాన్ని అందించింది. ఈ క్రమంలో ఆసుపత్రి వైద్యులు10 గంటల పాటు శ్రమించి అరుదైన అయోటిక్ శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శస్త్ర చికిత్సలో ప్రముఖ వైద్యులు డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ భరధ్వాజ్, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ విజయ్ మోహన్, డాక్టర్ కిషార్ ల బృందం పాల్గొనగా, వారి కృషితో రోగి యాకయ్య ప్రాణాపాయ%శీ% నుండి బయటపడ్డాడు. ముఖ్యంగా రోగి యాకయ్య కుటుంబం పేదరికం అనుభవిస్తుండడంతో నయా పైసా తీసుకోకుండా ఉచితంగా శస్త్ర చికిత్స నిర్వహించడం పట్ల రోగి కుటుంబ సభ్యులు ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనుభవజ్ఞులైన పలువురు వైద్య నిపుణులు ఈ శస్త్ర చికిత్సలో పాల్గొన్నట్లు ఆర్వియం ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ గోపికృష్ణ, సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో రోగికి ఎలాంటి ఖర్చు లేకుండా, నయా పైసా తీసుకోకుండా ఉచితంగా ఆపరేషన్ నిర్వహించినట్లు స్పష్టం చేశారు.

## ఫిట్నెస్ గ్రూప్ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజక వర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్



**గజ్వేల్ జూలై 09 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఫిట్నెస్ గ్రూప్ అసోసియేషన్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వారి ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గ స్థాయి హై స్కూల్ విద్యార్థుల (బాలుర) వాలీబాల్ టోర్నమెంట్ ఈ నెల అనగా జులై 12, 13 తేదీలలో రెండవ శనివారం మరియు ఆదివారం గజ్వేల్ లోని తెలంగాణ క్రీడా ప్రాంగణం, హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించబడును. ఈ టోర్నమెంట్ కు ఏ విధమైన ఎంట్రీ ఫీజు లేదు. కావున నియోజక వర్గంలోని అన్నీ ప్రభుత్వ మరియు ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ టోర్నమెంట్ ను జయప్రదం చేయాలని ఫిట్నెస్ గ్రూప్ ప్రెసిడెంట్ బాసాడి మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్ కు గాను ప్రథమ బహుమతి 2,000/- (రెండు వేల రూపాయలు), ద్వితీయ బహుమతి 1,500/- (ఒక వెయ్యి అయిదు వందల రూపాయలు), తృతీయ బహుమతి 1,000/- (ఒక వెయ్యి రూపాయలు) గా నిర్ణయించడమైనది అని తెలిపారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్స్ 9948108101, 7093 061 901, 9652 072193 అని తెలిపారు ఈ కార్యక్రమం లో ఫిట్నెస్ గ్రూప్ అసోసియేషన్ సెక్రెటరీ రాజు యాదవ్, వైస్ ప్రెసిడెంట్ హరికృష్ణ, జాయింట్ సెక్రెటరీ రామ్ చంద్రం , కన్నా యాదవ్, రఘుపతి, ఉపేందర్, దుర్గా, గిరి, బాలకిషన్, సాయి, రాజు చిన్న, శ్రీనివాస్, మహేష్, గణేష్ లు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ




**-ఘనంగా శాస్త్రుల చిద్విలాస శర్మ జన్మదిన వేడుకలు...**

**గజ్వేల్ జూలై 09 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన లో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ బుధవారం 5 వ సంవత్సరం 9వ రోజుకు చేరుకుంది, ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఉపాధ్యక్షులు డాక్టర్ కుమారస్వామి, లయన్ పరమేశ్వర చారి, లయన్ గుడాల రాధాకృష్ణ, లయన్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రతి రోజు ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం పంపిణీ చేయడం జరిగిందని అందులో భాగంగా తిరుమలాపూర్ శ్యాంప్రసాద్ శర్మ కుమారుడు శాస్త్రుల చిద్విలాస శర్మ జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో అల్పాహారంతో పాటు అరటి పండ్లు బ్రెడ్, పులిహోర పంపిణీ చేసి అనంతరం నిరుపేదలకు వస్త్రాలను పంపిణీ చేయడం జరిగిందని, నిరుపేదల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న శాస్త్రుల చిద్విలాస శర్మకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాజేశ్వర శర్మ, శ్యామ్ సుందర్ శర్మ, రామేశ్వర శర్మ, రుషికేశ్ శర్మ తదితరులు పాల్గొన్నారు

## భూసేకరణ వేగవంతం చేయాలని ఆదేశించిన కలెక్టర్



**జహీరాబాద్, జులై 9 (మన వార్త):** నిమ్జ్ భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో నిమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, ఆర్డీవో రామిరెడ్డి, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ నిమ్జ్ ప్రాజెక్టు ఫేస్ -1 కు అవసరమైన భూమి సేకరించాల్సి ఉందని దాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఫేస్ 1 లో మొత్తం 3, 240 ఎకరాల భూమి అవసరం కాగా, ఇప్పటి వరకు 2, 888 ఎకరాల భూమి మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన భూ సేకరణ ఇంకా పూర్తి కాలేదని, సంబంధిత గ్రామాల రైతులు, భూమి యజమానులతో సన్నిహితంగా చర్చించి సమస్యలను పరిష్కరించి భూసేకరణను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. నిమ్జ్ ద్వారా పరిశ్రమలు, ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు. భూముల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ అన్నారు. అంతకు ముందు కలెక్టర్ ప్రావీణ్య హెూతి కె కేజిబివి పాఠశాలను తనిఖీ చేశారు. వంటగదిని, స్టోర్ రూమును, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి హాస్టల్లో ఉన్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ లోకి బిజెపి నాయకురాలు



**కుత్బుల్లాపూర్, జులై 9, (మన వార్త ప్రతినిధి రాజు )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 132 జీడిమెట్ల డివిజన్ బిజెపి పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి అలివేలు,మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం శ్రీశైలం గౌడ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉండబోతున్నాయని తెలిపారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉండబోతున్నాయని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో నడుస్తున్న ప్రజాపాలన, సంక్షేమా అభివృద్ధి, సుపరిపాలన మన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు పార్టీ బలోపేతం అయిందాన్నారు. రాహుల్ గాంధీ గారి పిలుపు మేరకే కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగానే కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరుగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అలివేలు, సంగీత, శోభా, సుమిత, పార్వతీ, వరలక్ష్మీ, శిరీష, స్వప్న, కళ్యాణి, విజయ, 132 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక నిరంకుశత్వాన్నీ ప్రతిఘటిద్దాం




**కుత్బుల్లాపూర్, జులై 9,(మన వార్త ప్రతినిధి రాజు)** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో సిఐటియు ఎఐటియుసి ఏఐసిటియు ఆధ్వర్యంలో సమ్మె ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్, ఐఎన్టియుసి జిల్లా నాయకులు విజయ చందర్ ఏఐసిటియు మండల నాయకులు దస్తగిరి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రకటించాలని మరియు పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతం అయిందన్నారు. ఈ సమ్మెకు ప్రజలు ప్రజాతంత్ర వాదులు బాసటగా నిలిచారన్నారు.లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం ఉద్యోగ వర్గం కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు ఫెడరేషన్ లు అసోసియేషన్లు సమ్మెలో పాల్గొన్నయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ 282 జీవోని తీసుకొచ్చిందన్నారు. లేబర్ కోడ్స్ అమల్లో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10 గంటల పని దినాన్ని అమలు చేయడంతో పాటు రాత్రి శక్తుల్లో మహిళలు పనిచేయాలని నిర్ణయించిందన్నారు.నాలుగు లేబర్ కోడ్ల సాగుతో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ కఠినతరం చేశారు అన్నారు. కార్మిక సంఘాల రద్దు చేసేందుకు బతికి ఇస్తున్నారు అన్నారు.కార్మిక శాఖ పూర్తిగా నిర్వీర్యం చేసి యాజమాన్యాలకు లబ్ధి చేకూర్చే విధంగా మార్చారన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక హక్కులను నిర్వీర్యం చేయటం కార్మిక చట్టాలను సరళతరం చేయడం, కార్మిక సంఘాలు లేని భారతదేశాన్ని పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు బహుమానంగా ఇచ్చే దానికోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వం తహతహలాడుతుందన్నారు. దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని ఆ బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. ప్రజల ఆస్తులను కార్పొరేట్స్ కు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతకు విచ్ఛిన్నం చేసే చర్యలను ఈ సమ్మె జయప్రదం చేయటం ద్వారా తిప్పికొడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎఐటియుసి, ఏసిటియుఐ, ఎన్టిసి నాయకులు, కార్యకర్తలు ఎం చంద్రశేఖర్ ఆశీ. యాదయ్య, దస్తగిరి విజయ చందర్ సుభాష్ రవి కిరణ్ రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల కోసం ఉద్యమానికి మద్దతు మేడ్చల్‌లో జిల్లా స్థాయి సదస్సు



**మల్కాజిగిరి, జూలై 9 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సదస్సులలో భాగంగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సమితి జిల్లా అధ్యక్షులు ఎన్. వినయ్ ఆధ్వర్యం వహించారు.ముఖ్య అతిథిగా ఎంఆర్పీఎస్ - ఎంఎస్పి జాతీయ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి తిపరపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కేశపాగ రాంచందర్ మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా ఇంచార్జి మరిగారి నర్సింహ హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల పింఛను రూ.4000 నుండి రూ.6000 పెంచుతామని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పింఛను రూ.2000 నుండి రూ.4000 పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ, ప్రభుత్వంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా అమలు చేయలేదని విమర్శించారు.అలానే, పెన్షన్‌ల కోసం దరఖాస్తు చేసిన వారు మూడు సంవత్సరాల నుంచి నిరీక్షణలో ఉండడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.వికలాంగులకు పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు రిజర్వేషన్లు కల్పించాలనీ, 5% జిఓ ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల నెరవేరేందుకు ఆగస్టు 13న హైదరాబాద్‌లో నిర్వహించనున్న పెన్షన్‌దారుల మహాగర్జన సభను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్, తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ ప్రతినిధి మనోహర్, విహెచ్పిఎస్ నాయకులు కె.బి. జయహరి, బండారి లక్ష్మి, బి. రజిత, షైక్ షభానా, వై. రాము, జి. నర్సింహ, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మచ్చ బొల్లారం డివిజన్‌లో అభివృద్ధిపై సమావేశం జోన్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు విన్నవించిన వెల్ఫేర్ సంఘాలు



**మల్కాజ్గిరి జిల్లా జులై 9 మన వార్తా జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని మచ్చ బొల్లారం 133 డివిజన్ లోని వివిధ కాలనీల అభివృద్ధిపై ముఖ్య సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్ రాజ్ జెతేందర్ నాథ్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని కలుసుకుని, మల్లారెడ్డి కాలనీ, సురభి కాలనీ, ప్రసాంత్ విహార్, మల్లికార్జున్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు సభ్యులు తమ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా కాలనీల్లో ఎదురవుతున్న ప్రధాన సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా సీసీ రోడ్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, మరియు పిల్లల ఆటస్థలాల ఏర్పాటు ఆటోపకరణాలతో సహా వంటి అంశాలపై చర్చ జరిగింది.వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు అందరూ చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ సానుకూలంగా స్పందిస్తూ, అందించిన ప్రతిపాదనలను త్వరలోనే ఆమోదించి పనులు చేపడతామన్నారు.ఈ సమావేశంలో మల్లికార్జున్, గురునాధం, తివారి, రామకృష్ణ, ధర్మారెడ్డి, కుల్దీప్, నర్సింగ్, వెంకటేష్ మరియు ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎప్పుడెప్పుడా అని కొండంత ఆశతో బీసీ వర్గాలు ఎదిరి చూస్తున్న

## రిజర్వేషన్ల అమలు నిర్ణయం రేపటి కేబినెట్లో జరుగున లేక బీసీల ఆందోళన తప్పదా



**–పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా...**

**వేములవాడ , జులై 09 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపించుటకు గాను ,రేపు జరుగనున్న కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకొని జీఓ జారి చేసి,కోర్టు విధించిన గడువు లోపున రిజర్వేషన్లను,ఎన్నికలను నిర్వహించుటకు నిర్ణయాలు గైకొననున్నట్లుగా పత్రికల ద్వార తెలియుచుండేనని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. ఎప్పుడెప్పుడా అని బీసీ వర్గాలు ఎదురుచూస్తున్న 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలను నిర్వహించుటకు రేపటి కేబినెట్లో నిర్ణయం తీసుకొని, జీఓ జారి చేసి కోర్టు తీర్పు ప్రకారం స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వించినట్లయితే బీసీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తారని,పార్ల మెంట్ ఆమోదం లేకుండా,రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చకుండా,కేబినెట్ నిర్ణయంతో జీవో జారీ చేస్తే,రిజర్వేషన్లకు చట్టబద్ధత ఎలా వస్తుందని న్యాయనిపుణులు కొందరు అనుమానాలు వ్యక్త పరుతున్నారని నరేందర్ అన్నారు.బీసీ రిజర్వేషన్ బిల్లులు కేంద్రం ఆమోదం లేకుండా, రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చకుండా,ఎన్నికలు నిర్వహిస్తే న్యాయపరమైన చిక్కులు తప్పవని,ప్రభుత్వ నిర్ణయాన్ని ఎవరైన కోర్టులో సవాల్ చేస్తే,ఎన్నికలు నిలిచిపోయే అవకాశాలు ఉండునని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నందున,కేబినెట్లో చట్టబద్ధంగా,శాస్త్రీయంగా రిజర్వేషన్ల అమలుకై నిర్ణయాలు తీసుకోవాలని,లేదా అఖిలపక్షంతో తమిళనాడు తరహాలో కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు,కోర్టు గడువు తీసుకోవాలని,చట్టబద్ధత లేని జీవోలతో ఎన్నికలు నిర్వహించి,బీసీ వర్గాలను చిక్కుల్లో పడకుండా జాగ్రత్తలు వహించాలని,బీసీ వర్గాలు నిరాశ,నిస్పృహలకు గురి కాకుండా చూడాలని రాష్ట్ర కేబినెట్ ను పొలాస నరేందర్ కోరారు.

## మల్కాజ్గిరి సమస్యలపై జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ తో సమావేశం వినతి పత్రాలు అందజేశారు



**మల్కాజ్గిరి జిల్లా జూలై 9 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి నియోజకవర్గంలోని వివిధ సమస్యలపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ని ప్రధాన కార్యాలయంలో కలిసి, ఇతర ప్రజాప్రతినిధులు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రస్తావించిన అంశాలు,మల్కాజ్గిరి నియోజకవర్గంలోని చెరువులను సుందరీకరించడం, వాటి సరిహద్దులు నిర్ణయించి, ఫెన్సింగ్ వేసి పరిరక్షించడం.బండ చెరువులో మురుగునీరు చేరకుండా డైవర్షన్ లైన్ ఏర్పాటుకు సహకరించడం.హిందూ స్మశాన వాటికలో డంపింగ్ యార్డును ఎత్తివేయడం.అల్వాల్ జొన్న బండ సర్వే నెంబర్ 22 మరియు 23 భూములు కబ్జా కాకుండా, సర్వే నెంబర్ 582 మరియు 583లో ఉన్న భూములను పరిరక్షించడం.నేరేడ్మెట్ డివిజన్ మధురానగర్ కాలనీలోని మున్సిపల్ గ్రౌండ్ స్థలాన్ని పరిరక్షించడం.ఈ సమస్యలపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ సానుకూలంగా స్పందిస్తూ, వెంటనే సంబంధిత అధికారులకు సమస్యలను తెలియజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సీఈ కోటేశ్వర్, ఈఈ నారాయణ, డీ ఈ శుక్లజ, నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మేకల రాము, యాదవ్ లడ్డూ, నరేందర్ రెడ్డి, మురుగేష్, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, మధుసూదన్ రెడ్డి, శివ గౌడ్, శ్రీధర్ గౌడ్, వంశీ, హేమంత్ పటేల్, పవన్, మోసిన్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, సాయి గౌడ్, సుమన్ గౌడ్, వెంకటేష్ యాదవ్, సతీష్ తిరుపతిరావు, విజయ్ శేఖర్, జనార్ధన్, వివిధ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి అభివృద్ధిపై కార్యదర్శి ఇలంబర్తిని కలిసిన ప్రతినిధులు కీలక అంశాలపై వినతులు



**మల్కాజ్గిరి జిల్లా జూలై 9 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అభివృద్ధి పనుల వేగవంతం చేయాలన్న ఉద్దేశంతో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మెట్రోపాలిటన్ ప్రాంతం మరియు పట్టణ అభివృద్ధి శాఖ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ కే. ఇలంబర్తి ఐఏఎస్ ని ప్రతినిధులు కలిసి, వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యంగా ప్రస్తావించిన అంశాలు రెండు,ఏఓసి పరిధిలో అదనపు రోడ్ల నిర్మాణానికి తగిన చర్యలు తక్షణమే చేపట్టాలని,నేరేడ్మెట్ ఆర్కేపురం ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలని వినతి చేశారు.ఈ అంశాలపై కార్యదర్శి కే.ఇలంబర్తి సానుకూలంగా స్పందిస్తూ, తగిన సూచనలతో సంబంధిత శాఖలకు దిశానిర్దేశం చేస్తామని హామీ ఇచ్చారు.

## మల్కాజ్గిరి త్రాగునీరు మురుగునీరు సమస్యలపై జలమండలి ఎండి.అశోక్ రెడ్డిని కలిసిన ప్రతినిధులు



**మల్కాజ్గిరి జిల్లా జూలై 9 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి నియోజకవర్గంలో త్రాగునీరు, మురుగునీరు సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరుతూ.ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి మానేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని ప్రజా ప్రతినిధులు కలిసి వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రతినిధులు ప్రధానంగా ప్రస్తావించిన అంశాలు,మచ్చబొల్లారం డివిజన్లోని జనప్రియ ఆర్కేడ్లోని నీటి బిల్లు బకాయిలను రద్దు చేయాలని,నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజీ యు జి డి పనులు తక్షణమే ప్రారంభించాలని,భూగర్భ డ్రైనేజీ మరియు త్రాగునీటి పైపులపై నూతన ప్రతిపాదనలు సమర్పిస్తూ,మచ్చబొల్లారం పంచశీల్ ఎన్క్లేవ్ పరిసర ఏడు కాలనీల్లో మురుగునీరు అవుట్లెట్ లేకపోవడంతో నిల్వ నీరు బోర్లలలో కలుషితమవుతున్న పరిస్థితిని వివరించారు. నురుగు నీరు రావడం, ప్రజారోగ్యం మీద ప్రభావం పడుతున్న విషయాలపై ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యలపై ఎండి. అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించి, పరిష్కార దిశగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ ఆదేశాల మేరకు...



**-మొక్కలు నాటిన చైర్మన్ రవీందర్ గుప్త...**
**గజ్వేల్ జూలై 09 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
వన మహోత్సవంలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు బుధవారం ప్రసిద్ధ నాచగిరి క్షేత్రం వద్ద ఆలయ పాలకమండలి చైర్మన్ రవీందర్ గుప్త, ధర్మకర్తలు మొక్కలు నాటారు. మొదటగా పాలక మండలి సభ్యులు శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో దేవాదాయశాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు, పాలక మండలి సభ్యులు జగ్గయ్యగారి శేఖర్ గుప్త, దేశపతి ఉషశ్రీ రాజశేఖర శర్మ, తిరుమల రావు, రుద్ర శ్రీహరి, కొత్తపల్లి శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, జగన్నాథచార్యులు, సిబ్బంది సుధాకర్, పాండు, నరేందర్, అర్చకులు గోపాల కృష్ణ శర్మ, హరి ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాన్ ఇండియా ఆధ్వర్యంలో బాలల సంరక్షణ పై చట్టపరమైన విషయాలపై అవగాహన




**-చిన్న శంకరంపేట...**
**జూలై 9 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
ప్లాన్ ఇండియా , మెదక్ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు బాలల సంరక్షణ విభాగం సంయుక్తంగా బాలల సంరక్షణ మరియు చట్టపరమైన అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమం మొబైల్ వాన్ ద్వారా మెదక్ జిల్లా లోనీ పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో 6 రోజుల పాటు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు , ఇందులో భాగంగా ఈరోజు కార్యక్రమం చిన్న శంకరంపేట లో బాలల సంరక్షణకు సంబంధించిన చట్టాల పై మరియు రిపోర్టింగ్ అండ్ సపోర్టింగ్ మెకానిసిమ్స్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ సంధ్య ప్లాన్ ఇండియా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాహుల్ లో మాట్లాడుతూ బాలల సంరక్షణ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మొబైల్ ఫోన్ ద్వారా యువతీ యువకులు ఇబ్బందులు పాలవుతున్నారని అదేవిధంగా కంటి సమస్యలతో కూడా బాధపడుతున్నారని ఇంటి వద్ద తల్లిదండ్రులు పిల్లలకు మొబైల్ ఫోన్లు చూడకుండా ఉండేందుకు దృష్టి పెట్టాలని వారు తెలిపారు, మొబైల్ ఫోన్ ద్వారా మంచి చెడు రెండు ఉన్నాయని వాటిలో మంచిని గ్రహిస్తూ చెడును వదిలే విధంగా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు సూచించారు ఈ కార్యక్రమం లో తెలంగాణ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ వాణి కుమారి, ఏఎస్ఐ విఠల్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సంధ్య, అంజమ్మ.షి టీమ్ , విమెన్ ఎంపవెమెంట్ హబ్ సిబంది, అంగన్వాడీ టీచర్లు నాగరాణి, మాలతి, రేణుక, జ్యోతి, ఎ న్ ఎం లు, ఆశా వర్కర్స్ , ఐ కె పి సిబంద, ప్లాన్ ఇండియా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాహుల్, ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సోషల్ వర్కర్స్ మంజుల,రవి తదితరులు పాల్గొన్నారు

## కల్తీకల్లు బాధితులను పరామర్శించిన ఎంపీ ఈటల రాజేందర్..



**మల్కాజ్గిరి జూలై 9 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** విషపు కల్లు తాగి అనేకమంది తీవ్ర అస్వస్థతకు గురవుతుండడం, మృతులు సంభవించడం ఆందోళన కలిగించే అంశమని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. వడ్డేపల్లి రాజేశ్వరరావుతో కలిసి ఆయన నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.తాజా ఘటనలో మలినంగా తయారు చేసిన కల్లు తాగి మూడు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. వారిలో ఒకరు ఇంటి వద్దే మరణించగా, ఇద్దరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. 7 మంది గాంధీ ఆసుపత్రిలో, మరో 15 మంది నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో చాలామంది కిడ్నీలు దెబ్బతిన్నట్లు సమాచారం.ఈటల రాజేందర్ మాట్లాడుతూ,ఇది తాగేవాళ్లంతా పేదవాళ్లు. రోజు కూలి చేసుకునే వారు. ఉపశమనం కోసం కొంతమంది కల్లు తాగడం సర్వసాధారణం. కానీ కల్తీకల్లు వల్ల ఇప్పుడు ప్రాణాలు పోతున్నాయి. బాధితులందరికీ ఉచితంగా వైద్యం అందించాలి. ఒక్కో బాధిత కుటుంబానికి కనీసం కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి.ప్రభుత్వం దాచే ప్రయత్నం చేసినా ఇది దాగదు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించటం వల్లే ఈ పరిస్థితి వచ్చింది. కల్లు కల్తీ కాకుండా నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆదాయంపైనే దృష్టి పెడుతుంది. 10 వేల కోట్ల ఆదాయం ఇప్పుడు 50 వేల కోట్లకు చేరింది. కానీ ఇది పాజిటివ్ ఆదాయం కాదు ప్రజల ప్రాణాలను తీసే ఆదాయం. ఈటల రాజేందర్ సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 282 జీవోను రద్దు చేయాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో




**-చిన్న శంకరంపేట...**
**జూలై 7 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా 282 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో చిన్న శంకరం పేట మండల కేంద్రంలో మెదక్ చేగుంట రహదారిపై ఆశా వర్కర్లు ధర్నా రాస్తారోకో చేపట్టారు, అనంతరం స్థానిక తహశీల్దార్ మాలతికి వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌరీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 29 చట్టాల సవరణను వెంటనే రద్దు చేయాలని, కార్మికుల పని సమయాన్ని తగ్గించాలని, కార్మిక రంగంలో సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను అమలు చేయడానికి ప్రతిపాదించిన 10 గంటల పని దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 రూపంలో ముందుకు తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ జీవో పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడుతున్న తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చదని ఆయన అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి 282 జీవోను వెంటనే రద్దు చేయాలని వాడు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు దేవమ్మ,ఏసుమని, కవిత, జ్యోతి ,మీనా, యాదమ్మ, రాజమణి, అనిత, అనురాధ, సంతోష, లలిత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# ఇల్లంతకుంట తహసిల్దార్ గా రాజమల్లు..



**జమ్మికుంట, జులై 09( మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట తహసిల్దార్ గా దాసరి.రాజమల్లు బుదవారం బాధ్యతలు చేపట్టారు.నూతన తహశీల్దార్ ను శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం చేసి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మెమొంటోను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఫౌండేషన్కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్, దేవస్థానం ధర్మకర్త గొడిశాల పరమేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం అవగాహన కార్యక్రమం దళిత సంఘాలకు సమాచారం లేకపోవడం పట్ల అసంతృప్తి




**మల్కాజ్గిరి జిల్లా జూలై 9 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటపురం కొత్త బస్తీ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో సోమవారం నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం అవగాహన సదస్సు పై స్థానిక దళిత, బహుజన సంఘాల నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తీరుపై గద్దర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు సి.యల్. యాదగిరి మాట్లాడుతూ,ఇది పౌర హక్కులకు సంబంధించి ఎంతోముఖ్యమైన అవగాహన కార్యక్రమం. కానీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, దళిత, లంబాడా, అంబేద్కర్ సంఘాలకు ఈ కార్యక్రమం గురించి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. అధికారుల హాజరుతో నిర్వహించిన ఈ కార్యక్రమం లో ప్రజల భాగస్వామ్యం లేకుండా చేయడం బాధాకరం. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, సోషల్ వెల్ఫేర్, రక్షణ శాఖ, చైల్డ్ వెల్ఫేర్, సివిల్ సప్లై, మెడికల్ వంటి శాఖల అధికారులు పాల్గొన్నారు. అయితే, బస్తీల్లో నివసించే సామాన్య ప్రజలతో పాటు, సంఘాల నాయకులను కూడా పిలిచి, పౌర హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్కూళ్లలో అధిక ఫీజులపై అవగాహన కల్పించాల్సిందిగా దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం ఫ్రంట్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఎస్సీ ఎస్టీ ఫెడరేషన్, గద్దర్ అభిమానుల సంఘం, జజ్జనక కళా మండలి లు ఈ విషయంలో స్పందిస్తూ, ప్రభుత్వ అధికారులు ఇకపై జరిగే కార్యక్రమాలలో ప్రజా భాగస్వామ్యాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాయి.

# కార్మికుల చట్టం పకడ్బందీగా అమలు చేయాలి...




**– దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఎం పార్టీ మద్దతు ...**
**దేవరకద్ర ప్రతినిధి,జులై09(మన వార్త జి.రవికుమార్)**
జులై 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లారు.ఈ సందర్భంగా ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకట్ రాములు, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు శారద,సిఐటి జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ.. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ రద్దు చేయాలని కోరారు.భావన నిర్మాణ కేంద్ర చట్టం 1996. అంతరాష్ట్ర వలస కార్మికుల చట్టం 1979 లను కాంటాక్ట్ కార్మికుల చట్టం 1970 లను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. కార్మికులందరికీ కనీసం వేతనం 26,000 ఇవ్వాలని అన్నారు. కార్మిక సంఘల ప్రతినిధులతో వెల్ఫేర్ బోర్డు అడ్వైంచరీ కమిటీ నియమించి బోర్డు నిధులు దుబ్బార కాకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని కోరారు.అదేవిధంగా ప్రమాద మరణానికి 10 లక్షల సహా మరణానికి ఐదు లక్షలు దాన సంస్కారాల ఖర్చు ప్రసక్తి వివాహ కానుకలను లక్ష రూపాయలకు పెంచాలని తెలిపారు.కనీసం పెన్షన్ తొమ్మిది వేలు ఇవ్వాలని,కేంద్రాల చట్టంలోని స్కాలర్షిప్ వసతి గృహాలు అడ్డాలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు.2009లో నమోదు చేసుకున్న కార్మిక కార్డులను వెంటనే రెన్యువల్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్, గ్రామపంచాయతీ కార్మికులు అశోక్,నాగన్న, అజిత్,రాజు,రాములు,ఖాదర్,శ్రీను,అంగన్వాడీ కార్మికులు శారద, కవిత,ఆశ కార్మికులు అనసూయ నీలమ్మ,సిపిఎం పార్టీ మండల నాయకులు చిరంజీవి,మణివర్ధన్, చిన్నయ్య,వెంకటేశు, మొగిలి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మదనాపురం మండల కేంద్రంలో వికలాంగుల పెండింగ్ పింఛన్లు మంజూరు చేయాలని వికలాంగుల కార్పొరేషన్ బలోపేతం చేయాలని తహసీల్దార్ మోహన్ కు ఎన్పిఆర్డి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు చెన్నయ్య, చిన్నరాయుడు,నాగమ్మ,పరశురాములు,వెంకటేశు,సిపిఎం నాయకులు మండల కార్యదర్శి వెంకట్రాములు,చిరంజీవి,మని వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# శస్త్ర పబ్లిక్ స్కూల్లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు..



**హుజూరాబాద్,జూలై09( మన వార్త ప్రతినిధి):**
ప్రకృతినే పరమాత్మగా భావించే సనాతన ధర్మంలో ప్రకృతి ఆరాధనకు నిర్దిష్టమైన సంప్రదాయాలు సువ్యవస్థితమయ్యాయి. ఆ సంవిధానంలోనిదే ఆషాఢ మాసం బోనాలు.అమ్మ ఇచ్చే అనుగ్రహ ఫలితాల్ని బట్టి జానపదులు శక్తిరూపాలకు పేర్లు నిర్ణయించుకున్నారు. ఈ శక్తిమాతలకు ఆషాఢంలో సభక్తికంగా ఆహారపదార్థాల్ని నివేదించే సంప్రదాయం బోనాల వేడుకగా తెలంగాణలో స్థిరపడింది. అందులో భాగంగానే హుజూరాబాద్ విద్యానగర్ లోని శస్త్ర పబ్లిక్ పాఠశాలలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణను రంగ వల్లులు, పూలతో అందంగా అలంకరించారు. విద్యార్థులు బోనం కుండలను ఇంటి వద్దనే అందంగా అలంకరించుకొని పాఠశాలకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వేణుమాధవ్ మాట్లాడుతూ, పిల్లల్లో ఆధ్యాత్మికతను, భక్తి భావాన్ని పెంపొందించడానికి ఇలాంటి పండుగలు దోహదపడుతాయని తెలిపారు. పంచభూతాలను గ్రామదేవతలుగా భావించుకొని బోనాన్ని నైవేద్యంగా సమర్పించే సంప్రదాయం వెనుక దాగి ఉన్న శాస్త్రీయ విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ సంగీత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వశిష్ట స్కూల్లో గోరింటాకు ఉత్సవాలు



**మల్యాల, జులై 09(మన వార్త ప్రతినిధి)**
మల్యాల కేంద్రంలోని వశిష్ట స్కూల్లో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని బుధవారం గోరింటాకు ఉత్సవాలను నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు ముదాం తిరుపతి తెలిపారు. గోరింటాకు పెట్టుకోవడం వల్ల గోర్లు ఆరోగ్యంగా ఉండడంతో పాటు, చర్మ సంబంధిత సమస్యలు తగ్గుతాయని, శరీరంలో వేడి తగ్గి సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

# ఇందిరా మహిళా శక్తితో ఆర్థిక ప్రగతి



**-వివో అధ్యక్షురాలు జాహేదా...**
**శంకరపట్నం:జూలై09(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
ఇందిరామహిళ శక్తితో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించవచ్చని వివో అధ్యక్షురాలు జాహేదా అన్నారు.శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో మహిళా సంఘాల వివో అధ్యక్షురాల్ల ఆధ్వర్యంలో బుధవారం మహిళా సంఘ సభ్యురాల్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివో అధ్యక్షురాలు జాహేద మాట్లాడుతూ,,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలను బలోపేతం చేయడం కొరకు ఇందిరా మహిళా శక్తి అనే కొత్త పథకం ద్వారా 15 రకాల వ్యాపార కార్యక్రమాలను రూపొందించిందని వివరించారు.మహిళలు వ్యాపార రంగాల్లో రాణిచ్చేందుకు బ్యాంకుల సహకారంతో రుణాలు అందించేందుకు తోడ్పాటు అందిస్తుందన్నారు.ఈనెల 18 వరకు గ్రామస్థాయిలో ఇందిరమ్మ మహిళ శక్తి సమావేశాలు జరుగుతాయని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో వివోఏలు అజీమా,లలిత మహిళా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులోని అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి



**-తహాసిల్దార్ కు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భూభారతి , రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పాత రికార్డుల ఆధారంగానే క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తులు పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం రోజు మోటకొండూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి , రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత తహసిల్దార్ తో మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించి సమస్య పరిష్కరించుటకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. వచ్చిన ప్రతి దరఖాస్తు భూభారతిలో తప్పక నమోదు చేయాలన్నారు. దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. భూ భారతి , రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి , సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమనంత త్వరగా పరిష్కరించి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చూడాలన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పాత రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగ దివ్య కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఇల్లంతకుంట జులై 09 (మన వార్త ప్రతినిధి):**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలో జిల్లా నాయకులు మంద వంశీకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం రోజున మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులచే మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మంద వంశీకృష్ణ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని 1949లో నలుగురి విద్యార్థులతో ప్రారంభమైన ఏబీవీపీ ఈరోజు అన్ని యూనివర్సిటీలలో కళాశాలలో అత్యధికంగా సభ్యత్వం ఉన్నటువంటి ఏకైక విద్యార్థి సంఘం ఏబీవీపీ అని దేశం ధర్మం కోసం పనిచేసే విద్యార్థి సంఘం జాతీయ భావాలు కలిగినటువంటి విద్యార్థి సంఘం ఏబీవీపీ అని పేర్కొన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ సమాజ హితం కోసం నాటి నుంచి నేటి వరకు అలుపెరగకుండా పోరాటం చేస్తున్న ఏకైక సంస్థ ఏబీవీపీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేణు,ప్రవీణ్,పవన్,చరణ్,నందు,గానేణ్,రాజు,ఉదయ్,అనిల్,మధు,జశ్వంత్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 108 బంగారు పుష్పాలతో శ్రీవారికి అష్టదళ పాదపద్మార్చన



**-స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణ మహోత్సవం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో , శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ బుధవారం రోజు చేయగా భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఉదయం 10:30 లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంటేశ్వరు స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధానార్చకులు తిట్టకవి శ్రావణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి నిత్య అన్న ప్రసాద వితరణలో నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు శ్రీవారిని మాడవీధులలో ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం వేంకటేశ్వరస్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకొని (బేస్మెంట్ లెవెల్ , పిల్లర్ లెవెల్ , స్లాబ్ లెవల్) పూర్తి అయిన లబ్ధిదారులకు విడతల వారీగా 5 లక్షల రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో ప్రతి సోమవారం డబ్బులు జమ చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధ వారం రోజు వలిగొండ మండలం నాతాళ్లగూడెం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుతో కలెక్టర్ మాట్లాడుతూ వేగంగా తమ ఇంటి నిర్మాణాలు పూరి చేసుకోవాలన్నారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. ప్రతి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం కమిటీలు వేశామని మేస్త్రి లు ఎక్కువగా డబ్బులు తీసుకోకుండా కమిటీ ఒక రేటు నిర్ణయించిందన్నారు. ఇసుక , సిమెంట్ , స్టీల్ , ఇటుక కూడా తక్కువ రేట్లు కి ఇవ్వాలని సంబంధిత యజమానులకు చెప్పడం జరిగిందన్నారు. అన్ని సదుపాయాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటూ ఇంటి నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా లబ్ధిదారులకు సరఫరా అయ్యే విధంగా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. మేస్త్రీ తో మాట్లాడి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## పేదోడి కండల్లో వెలుగులు నింపుతు నలుగురికి ఆదర్శంగా నిర్వహిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి.జులై 9 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం విజయవంతంగా 5వరోజులుగానిర్విరామంగావిజయవంతంగా సేవలు అందిస్తున్న సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిభిరం.రెండు రోజులుగా52మంది కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా సర్జరీలు పూర్తిఐదవ రోజు1000 మందికి పైగా కంటి శిబిరాన్ని సందర్శించగా700 మందికి కంటి పరీక్షలు నిర్వహణ35 మంది పేషెంట్లు కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక 350 పైగా ఉచిత కంటి అద్దాల పంపిణికల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సి.కె.ఆర్. ఫంక్షన్ హాల్ లోఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్.సి.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో శంకర నేత్రాలయ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య సందర్శించిన తదనతంరం మాట్లాడుతూఒక వ్యక్తి కంటి చూపు,ఒకకుటుంబాన్నినడిపించేవెలుగైతుందనినింపుతుందని,ఈ మధ్య కాలంలో కంటి సర్జరీలు,కంటి పరీక్షలు చాలా ఖర్చుతో కూడుకున్న పరిస్థితి అని,ప్రతి కుటుంబంలో ఆర్థిక పరిస్థితుల మూలంగా కంటి వైద్యం నిర్లక్ష్యం చేస్తున్నారనే ఉద్దేశ్యంతో,ప్రతి పేదవాడికి కంటి సమస్యను పరిష్కరించే సంకల్పంలో బాగంగానే.ప్రతి మండలంలో కంటివైద్యశిబిరాలుఏర్పాటుచేస్తున్నామనిఐదురోజులుగా4000మందికిపైగాశిబిరాన్నిసందర్శించగా,2900కిపైగాకంటిపరీక్షలునిర్వహించగా,వారిలో 155 మంది పేషెంట్లను కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక చేయడం జరిగిందని,1550 కి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని ఈ సందర్భంగా తెలియజేస్తూ,మరో రెండురోజులుశుక్రవారంవరకుసమయం ఉందని ప్రతి ఒక్కరు కంటి పరీక్షలుచేసుకొనితమకంటిసమస్యలుతొలగించుకునే ప్రయత్నం చేయాలనికోరారు. ఈకార్యక్రమంలోశంకర నేత్రాలయ డా.అలెక్స్ తో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులురచ్చశ్రీరాములు,నరేందర్ గౌడ్,యూసుఫ్ బాబా,గణేష్,రఘు,శ్రీపతి,శేఖర్, రాఘవెంధర్,శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లా జెల్లా పాడిపంటను...



**-సల్లంగా చూడాలని కోరుతూ...**

**గంభీరావుపేట. జులై 9 మన వార్త ప్రతినిధి...**

మున్నూరు కాపు సంఘం ఆద్వర్యంలో శ్రీ మహంకాళి దేవికి బోనాల పండుగ పిల్లా జెల్లా, పాడిపంటను,సల్లంగా చూడాలని కోరుతూ,,గంభీరావుపేట మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి దేవికి బోనాల పండుగ ను బుధవారం ఘనంగా నిర్వహించారు,మున్నూరు కాపు సంఘం ఆద్వర్యంలో మహిళలు ఇంటికో బోనం ఎత్తారు, వారి వారి ఇళ్ళ నుండి గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా పోతరాజుల విన్యాసాలతో శివసత్తుల పూనకాలాతో ఊరేగింపు శ్రీ మహంకాళి దేవాలయం వరకు కన్నుల పండుగగా బోనాల ఊరేగింపు సాగిందిబోనాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ మహంకాళి దేవి ఆలయాన్ని దర్శించుకున్న మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి బండారి బాల్రెడ్డి, ఎల్లారెడ్డిపేట మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు నంది కిషన్ ల ను సంఘం ప్రతినిధులు శాలువాలు కప్పి సన్మానించారు, ఆలయ అర్చకులు శ్రీనివాస్, రాజు మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్ లు పత్యేకపూజలు చేసి శ్రీ మహంకాళీ దేవికి తీపి వంటలు ను భోనాలను సమర్పించుకున్నారు, ఈ కార్యక్రమం లో స్థానిక మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు మహిళలు పాల్గొని ఆమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు,

## బాధిత కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే



**మల్యాల, జులై 09(మన వార్త ప్రతినిధి)**

మల్యాల మండలంలో పలు గ్రామాలకు చెందిన బాధితులను బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి అండగా నిలిచారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన జడ గణేష్, దయ్యాల రాజ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అలాగే మండల కేంద్రానికి చెందిన విరబత్తిని కమలమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆమెను పరామర్శించారు. ముత్యంపేట గ్రామానికి చెందిన కందరి రమణ రెడ్డి ఇటీవల పాముకాటుకు గురైన విషయం తెలుసుకొని అతన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, దారం ఆదిరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మేక లక్ష్మణ్ , కంచర్ల లక్ష్మణ చారి, సొంత ప్రకాష్ రెడ్డి, నక్క అనిల్, ఎండి ఇమామ్, జాఫర్ , వీర బత్తిని ప్రతాప్ , కటకం వినయ్ ,బాబు, దూడం రామాంజనేయులు, బట్టు విజయ్, మల్లేశం, కొక్కుల నాగభూషణం, గంగారెడ్డి, నాగులపేట సంజీవ్, రామగిరి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములలో బోర్డులు ఏర్పాటు చేసిన అధికారులు... ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే సహించేది లేదు



**-తహాశీల్దార్ షేక్ కరీం..**

**నార్సింగి జూలై 9 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నార్సింగి స్థానిక తహాశీల్దార్ షేక్ కరీం, ఇరిగేషన్ ఏఈ లు సాయి కిరణ్, ప్రదీప్ ల ఆధ్వర్యంలో కబ్జా కు గురైన బర్రెంకల కుంట లో బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ షేక్ కరీం మాట్లాడుతూ నార్సింగి లోని సర్వే నంబరు 624 లో గల బర్రెంకల కుంట పూర్తి విస్తీర్ణం రికార్డులో 5.14 ఎకరాలు ఉందని తెలిపారు. కుంట ను కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నించిన విషయం పత్రికల ద్వారా తెలిసి సర్వే నిర్వహించగా, సుమారు రెండు ఎకరాల భూమి కబ్జా కు గురి అయినట్లు తేలిందని అన్నారు. మంగళవారం ఇరిగేషన్ అధికారుల తో పాటు కబ్జాకు గురి అయిన కుంట హద్దులను ఏర్పాటు చేసి, కబ్జా చేసిన వారికి స్థలాన్ని వెంటనే ఖాలి చేయాలని ఆదేశించామని తెలిపారు. కుంట లో బోర్డును ఏర్పాటు చేశామని, ప్రభుత్వ భూములను, కుంటలను, చెరువులను, కబ్జా చేసినా, కబ్జా కు ప్రయత్నించినా, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారి పై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తహాశీల్దార్ షేక్ కరీం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీధర్, సర్వేయర్ శ్రీకాంత్, రెవెన్యూ, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అన్నిసదుపాయాలు



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని , విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం రోజు యాదగిరిగుట్ట మండలం మహబూబ్ పేట ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు విద్యా బోధన ఎలా చెప్తున్నారని అని టీచర్ ని అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలో విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. విద్యార్థుల నుండి బోధన సామర్థ్యాన్ని రాబట్టారు. విద్యార్థులు గణితంలో లెక్కాలను ప్రాసలను వినిపించడం జరిగింది. కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు చాలా బాగా చెప్పారని , వాళ్లకి స్వీట్స్ ఇవ్వడం జరిగింది. ప్రైవేట్ స్కూల్ కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చాలా చక్కగా ఇంగ్లీష్ లో ప్రాసలు చెప్పడం తో వాళ్ళని కలెక్టర్ అభినందించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. పరిశుభ్రమైన మంచినీటిని వాడాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

# గంజాయికి యువత బానిస కావద్దు




**-ఎస్సై సిరిసిల్ల అశోక్...**

**ఇల్లంతకుంట జులై 09 (మన వార్త ప్రతినిధి):**
యువత గంజాయి,డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఇల్లంతకుంట మండల స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ బుధవారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చాలామంది యువకులు,గంజాయికి అలవాటు పడి వారి చదువును వదిలి వారి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా ఇల్లంతకుంట మండలంలో గంజాయి సరఫరా చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. అనంతరం మాట్లాడుతూ యువకులు ఆన్లైన్ గేమ్స్ కి అలవాటు పడి బెట్టింగుల తో డబ్బులు పోగొట్టుకొని ఏం చేయాలో తెలియక మరణించినట్లు ఎన్నో సంఘటనలు చూశాం కాబట్టి ఈ ఆన్లైన్ గేమ్స్ లకు యువత దూరంగా ఉండాలని ఆకర్షించే ఆఫర్లతో వలవేసి సర్వం దోచేస్తారు. మొదట లాభాలు చూపించి గేమ్ కి బానిసలు చేస్తారు. మీ అత్యాశను ఆసరా చేసుకుని ఖాతా ఖాళీ చేస్తారు. ఆన్లైన్ గేమ్స్ కు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది ఇలాంటి యాప్స్ డౌన్లోడ్ చేసుకోవద్దు గేమ్స్ కు బానిస కావద్దని పిల్లలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని అన్నారు. గత కొన్ని రోజుల నుండి వర్షాలు బాగా కురవడం వలన రోడ్ల పైన గుంతల్లో వర్షపు నీరు ఉండడం వలన గుంతలు ఏర్పడక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని ఇచ్చినచో తల్లిదండ్రులపై కఠినమైన శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. ప్రతిరోజు కూడా పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది కాబట్టి త్రిబుల్ రైడింగ్ కానీ మద్యం సేవించి కానీ వాహనాలు నడిపిన వారిపై కేసు నమోదు చేసి వారిపై కఠినమైన శిక్ష తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం రెవెన్యూ శాఖ ద్వారా ఇసుక సరఫరా చేస్తుంది కానీ కొంతమంది ట్రాక్టర్ల యజమానులు వాటిని పక్కదారి పట్టించడం జరుగుతుందని పోలీసులకు విచారణ రావడం జరిగింది ఆకస్మికంగా తనిఖీ చేస్తే అలా ఎవరైనా పట్టుబడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు. ముఖ్యంగా మండలంలో గంజాయి సరఫరా చేసినా,సేవించినా 100 డయల్ కి చేసి పోలీసులకు సమాచారం అందించాలని,సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్సై సిరిసిల్ల అశోక్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# జర్నలిస్టు ప్రసాద్ కు ఘన నివాళి...




**వేములవాడ జూలై 09 ( మన వార్త ప్రతినిధి )**
సిరిసిల్ల నియోజకవర్గ టీవీ9 రిపోర్టర్ గర్దాస్ ప్రసాద్ కు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ, టెంజు ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. మృతుడు గర్దాస్ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం టియుడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, టెమ్జు అధ్యక్షులు ఇరుకుల ప్రవీణ్ మాట్లాడుతూ గర్దాస్ ప్రసాద్ మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటు అన్నారు. కడు పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న ప్రసాద్ కుటుంబ సభ్యులకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి డబుల్ బెడ్ రూమ్ ను మంజూరు చేయాలని వారు కోరారు. మీడియా అకాడమీ నుండి మృతుని కుటుంబ సభ్యులకు సహాయ సహకార అందేలా యూనియన్ ప్రతినిధులు కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సామల గట్టు మహమ్మద్ అజీమ్ లతోపాటు, సీనియర్ పాత్రికేయులు రాపల్లి సంతోష్ , సుకుమార్, పర్కల ప్రవీణ్, ప్రసాద్ రెడ్డి, కలీం, రియాజ్ ,గంగాధర్, తంగల్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వెంగల శ్రీనివాస్, మోర శ్రీకాంత్ , రెడ్డి రాజశేఖర్, గద గోని సాగర్, మధు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ సర్కార్ లేబర్ కోడ్లను రద్దు చేయాలి




**శంకరపట్నం:జూలై09(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా శంకరపట్నం మండల కేంద్రంలో ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య,సీపీఎం మండల కార్యదర్శి వెల్మరెడ్డి రాజిరెడ్డి ఆధ్వర్యంలో కేశవపట్నం బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మీడియాతో మాట్లాడారు..కేంద్రంలో జరుగుతున్న 44 చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికుల పొట్టను కొట్టిన కేంద్ర ప్రభుత్వాన్ని పాత చట్టాలను అమలుపరచాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 282ను వెంటనే రద్దుచేసి కార్మిక చట్టాలను కొనసాగించాలని పిట్టల సమ్మయ్య అన్నారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ,26వేలు ఇవ్వాలని భవన నిర్మాణ కార్మికుల నుండి నమోదు చేసుకున్న వెల్ఫేర్ బోర్డు కార్డులు వెంటనే రెన్యువల్ చేయాలని అన్నారు. ఈ శ్రమ్ గుర్తింపు కార్డులు అందరికీ అందజేసి కార్మికులకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రమాద మరణానికి 10 లక్షలు సహజ మరణానికి 5లక్షలు దహన సంస్కరణ ఖర్చు,వివాహ కానుకలకు రూ,1 లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులందరికీ రూ,10వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రేగుల కుమార్,దేవయ్య,కొనగంటి శ్రీనివాస్,బూర్తుల శ్రీనివాస్,తిరుపతి, రామస్వామి,మధ్యాహ్నం భోజన కార్మికుల జిల్లా కార్యదర్శి రజిత,రాజేశ్వరి,బొజ్జ సాయిలు,బాబా చక్రపాణి,మల్లేశం,సారయ్య,లలిత తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడిని మూడు గంటల్లోనేవెతికిసురక్షితంగా కుటుంబ సభ్యులకు

# అప్పగించిన వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి ఎస్సై కురుమూర్తి



**కల్వకుర్తి.జులై 9 మనవార్త ప్రతినిధి**
నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెదురుపల్లి గ్రామానికి చెందిన వి నరేందర్ కుమారుడైన రిత్విక్ వయసు 3 సంవత్సరాలు ఈరోజు ఉదయం 9 గంటల సమయంలో ఇంటి ముందు ఆడుకుంటు కనబడకుండా పోయాడు. వెంటనే అబ్బాయి తల్లి తల్లిదండ్రులు వెల్దండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయాన్ని నాగర్ కర్నూల్ ఎస్పీ దృష్టికి తేవడంతో, ఎస్పీ ఆదేశాల ప్రకారం వెల్దండ పోలీస్ వాల్లు ఆ గ్రామంలో ఉన్నటువంటి అనుమానాస్పద వ్యక్తులను విచారించి మరియు చుట్టుపక్కల పొలాల్లో వెతికి కేవలం మూడు గంటల్లోనే కేసును చేదించి సురక్షితంగా బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది . ఈ కేసులో పాల్గొన్న కల్వకుర్తి డిఎస్పి వెంకట్ రెడ్డి ని వెల్దండ సిఐ విష్ణువర్ధన్ వెల్దండ ఎస్సై కురుమూర్తి ని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అభినందించారు.

# రేవంత్ పై కెటిఆర్ సవాల్ సిగ్గు చేటు



**గంభీరావుపేట. జూలై 9 మన వార్త ప్రతినిధి**
గంబీరావుపేట మండల కేంద్రములో కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ కన్నమనేని చక్రధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇ రోజు గంభీరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు, ఇ సందర్భంగా మాట్లాడుతు,తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేయడం తప్ప ఏమైనా సలహాలు ఇచ్చే ఆలోచన లేదన్నారు,భారత రాజ్యాంగం సృష్టించిన రాష్ట్ర అసెంబ్లీని ప్రతిపక్ష పార్టీ నేతలు కించపరుస్తున్నారు అంటూ ధ్వజమెత్తారు,ప్రతిపక్ష పార్టీ హోదాలో అసెంబ్లీకి రాకుండా ఆయా వేదికలపై మాట్లాడుతూ ప్రభుత్వంపై కేటీఆర్ బురద చల్లడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీకి రాకుండా ప్రభుత్వంపై నేతలు విషం చిమ్మడం సరి కాదన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ 18 నెలలో మేనిఫెస్టో లో పెట్టిన పథకాలను దశలవారీగా అమలు చేస్తుంది. 10 ఏళ్ల పాటు బిఆర్ఎస్ అధికారంలో ఉండి నేతలు కోట్లు కూడా పెట్టుకుని రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో నెట్టారు అంటు ఘాటుగా వాక్యానించారు,అలాంటి ఆర్థిక లోటును అధిగమిస్తూ సబ్బండవర్గల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజా పాలనలో భాగంగా భారతదేశంలో ఏక్కడ లేని విధంగా అర్హులైన వారందరికీ సన్న బియ్యం ను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఎకరాకు 12000 చొప్పున రైతు భరోసాను పూర్తి స్థాయిలో వానాకాలం సాగు సమయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారు రైతులపై కాంగ్రెస్ పార్టీ కి ఉన్న చిత్తశుద్ధి అని కొనియాడారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు,కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి,ముస్తాబాద్ మండల మాజీ ఏఎంసిచేర్మన్ అంజన్ రావు సోషల్ మీడియా శంకర్, ఫాక్స్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఒరగంటి నర్సింలు ఎయంసి డైరెక్టర్లు రాజనర్సు యుండి అజాం మాజీ సర్పంచులు భూమరాజం రాఘవేంద్ర రెడ్డి పిట్ల వెంకటి పార్టీ సీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్ లచ్చయ్య నుశ్రాతుల్లా హుస్సేన్, యుండి యదుల్, లక్ష్మీనారాయణ గౌడ్ రాజశేఖర్ రాజిరెడ్డి లక్ష్మణ్ ప్రవీణ్ ప్రసాద్ నాంపల్లి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రానగర్ కాలనీలో22 లక్షలతో 18 ఫీట్ల రోడ్లు కు శంకుస్థాపన చేసిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి.మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోనీఇందిరా నగర్ కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డు10.19.20.21 వార్డులకు ప్రధాన కూటమి ఈ రోడ్డు ఇంతకుముందు 13.5 ఫీట్ల రోడ్డు ఉంటే ప్రజలకు ఇబ్బందికరంగా మారడంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఇంద్రానగర్ కాలనీ ప్రధాన రోడ్డును 22 లక్షలతో 18 ఫీట్లకు వెడల్పు పెంచడం జరిగిందని బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. అలాగే కల్వకుర్తి పట్టణాన్ని సర్వ సుందరంగా తీర్చిదిద్దడానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కంకణం కట్టుకున్నారని టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న జైపాల్ యాదవ్ కల్వకుర్తికి 100 పడకల హాస్పిటల్ ని తేలేకపోయారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషి పట్టుదల వల్ల కల్వకుర్తి పట్టణానికి వంద పడకల హాస్పిటల్ శాంక్షన్ అయిందని 45 కోట్ల 50 లక్షలతో 100 పడతల హాస్పిటల్ శంకుస్థాపన ఈనెల 11 వ తారీకు వైద్య శాఖ మంత్రి దామోదర నరసింహ శంకుస్థాపన చేయడం జరుగుతుందని అలాగే హైదరాబాద్ చౌరస్తా నుండి కుట్ర చౌరస్తా వరకు 34 కోట్లతో నాలుగు లైన్ ల రోడ్డును కోమటిరెడ్డి వెంకటరెడ్డి త్వరలో శంకుస్థాపన చేస్తారని ఇంద్రానగర్ కాలనీ ప్రజలు అభివృద్ధి పనులకు ప్రోత్సాహం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం 22 లక్షలతో ఇంద్రానగర్ కమాన్ నుండి సాయికిరణ్ ఇంటిదగ్గర ఉన్న చౌరస్తా వరకు రోడ్డు పని పూర్తవుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహాయ సహకారంతో త్వరలోనే ప్రభుత్వ పెట్రోల్ పంప్ నుండి పదవ వార్డు గుండా వెళ్లే ప్రధాన రహదారి వరకు 18 ఫీట్ల వెడల్పు రోడ్డు వేయించడం జరుగుతుందని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంద్రనగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 282 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా రాస్తారో




**చేగుంట జూలై 9(మన వార్తా ప్రతినిధి నరేందర్)**
దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా 282 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేగుంట మండల కేంద్రంలోని మెదక్ చేగుంట చౌరస్తా వద్ద సిఐటియు జిల్లా నాయకురాలు బలమని ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో చేపట్టారు, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన చేరుకొని ఆందోళనకారులను శాంతింప చేసి ధర్నా రాస్తారోకోని విరమింప చేశారు, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకురాలు బలమని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 282 జీవో విడుదల చేయడంతో ఎనిమిది గంటల పనిని కార్మికులు 10 వరకు పని చేయాలనే నిబంధన తేవడంతో కార్మికులు ఎంతో ఇబ్బందుల గురవుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 282 జీవనం రద్దు చేయాలని సిఐటి జిల్లా నాయకురాలు బాలమణి డిమాండ్ చేశారు, మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు డిసెంబర్ నుండి నేటి వరకు చెల్లించలేదని, దీంతో కార్మికులు చాలా ఇబ్బందుల గురవుతున్నారని నూట నడవడమే ఇబ్బందిగా ఉన్న కుటుంబాలు పనులు చేస్తున్నారని వెంటనే వారి బిల్లులు విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకురాలు బాలమని తోపాటు పంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన వంట నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు




**జహీరాబాద్, జులై 9 (మన వార్త):** జహీరాబాద్ ఎమ్మెల్యే కె మాణిక్ రావు పుట్టిన రోజును పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో మినరల్ వాటర్ ప్లాంట్ ను బిఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆర్థిక సహకారం తో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన అనంతరం పట్టణ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సేవల కొరకు వచ్చే ప్రజలకు మినరల్ వాటర్ ప్లాంట్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పుట్టిన రోజు సందర్భంగా వేడుకలు నిర్వహించుకుని వృధా ఖర్చులు చేయకుండా ఎమ్మెల్యే మంచి సేవా కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు తంజీం, అబ్దుల్లా, హజ్ కమిటీ మాజీ సభ్యులు మహ్మద్ యూసుఫ్, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు యండి యాకూబ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, నాయకులు పురుషోత్తం రెడ్డి, గణేష్, అప్పిరాజ్, ఆశమ్, జుబేర్, వహీద్, ఇబ్రహీం, అలీమ్, సలీం అశోక్ రెడ్డి, ప్రవీణ్ చింటూ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ మాస గోరింటాకు సంబరాలు...




**గంభీరావుపేట. జూలై 9 (మన వార్త ప్రతినిధి)** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు ఆషాడ మాస గోరింటాకు సంబరాలను ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్, కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్,వి. వాణి మేడం ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపాల్. ప్రొఫెసర్. విజయలక్ష్మి అధ్యక్షతన గోరింటాకు సంబరాలు విద్యార్థిని విద్యార్థులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ గోరింటాకు పెట్టుకోవడం వల్ల మన శరీరంలోని ఉన్న అధిక ఉష్ణోగ్రతను తగ్గించుటలోనూ, చర్మ సంబంధ వ్యాధులను నిర్మూలన చేయటంలోనూ ఎంతో ఉపయోగపడుతుందని అందుకు ప్రతి ఒక్కరు గోరింటాకు పెట్టుకోవడం చాలా మంచిదని సూచించారు. విద్యార్థినులు ఒకరితో ఒకరు గోరింటాకు పెట్టుకోవడం ఎంతో ఆనందాన్ని పొందామని తెలిపారు. ఈ కార్యక్రమానికి వైస్. ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం.ప్రభాకర్, ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు, టాస్క్ కన్వీనర్ డాక్టర్.జె. శ్రావణ్ కుమార్, డాక్టర్. ఆదివిష్ణు డాక్టర్. కేవీ. బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, మహేష్,శైలజ భార్గవి,తదితర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ



**హసన్ పర్తి జులై 09(మనవార్త ప్రతినిధి):**కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని సీఐటీయూ హసన్ పర్తి మండల కార్యదర్శి పుల్ల అశోక్ అన్నారు. బుధవారం దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పుల్ల అశోక్ ఆధ్వర్యంలో హసన్ పర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి,తహసీల్దార్ కు వినతి పత్రము అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మంద సుచందర్ మాట్లాడుతూ 2019లో కరోనా కాలంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో నాలుగు లేబర్‌కోడ్లు తీసుకువచ్చిందని తెలిపారు. దీనిలో భాగంగా ఫ్యాక్టరీస్, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనూ 8 గంటల పని స్థానంలో 10 గంటల పనిదినంగా మార్పు చేసిందని తెలిపారు. రక్షణ సౌకర్యాలు కల్పించకుండా మహిళలతో రాత్రి షిఫ్టులలో పనిచేయించుకునేందుకు యాజమాన్యానికి స్వేచ్ఛ ఇస్తూ, శ్రామిక మహిళల హక్కులను కాలరాస్తూ చట్టంలో సవరణలు తెచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి వేలు సుమన్. ఏఐఏడబ్ల్యూయు జిల్లా కమిటీ సభ్యురాలు వేలు రజిత,డివైఎఫ్ఐ నాయకులు నాంపల్లి మౌనిక, సిఐటియు నాయకులు ఉడత శ్రీవాణి, జనగాం శ్రీనివాస్, లోకిని శ్రీనివాస్,బొమ్మగాని వనజ, ఎండి అనిఫా,ఎండి అసిమా,సుధాకర్, పద్మ,రమేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పని చేయాలి



**-బండి రజని కుమార్...**

**హసన్ పర్తి జులై 09(మనవార్త ప్రతినిధి):**వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకరరావు ఆదేశాల మేరకు,హసన్ పర్తి మండల అధ్యక్షుడు డా.బండి రజినికుమార్ అధ్యక్షతన హసన్ పర్తి మండలంలోని జయగిరి, పెంబర్తి, గంటూర్ పల్లి గ్రామల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పార్టీకి విధేయుడిగా పార్టీ కష్టకాలంలో పని చేసిన నాయకులను ఎంపీటీసీలుగా సర్పంచ్లులు గా గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి కందుకూరి చంద్రమోహన్,ఇంఛార్జిలు,ఎల్లవుల కుమార్ యాదవ్,విక్టరీ బాబు, చింతల లక్ష్మణ్ యాదవ్,పేసరూ శరత్ రెడ్డి,బొమ్మగాని వెంకటేష్ గౌడ్,బట్టు రాకేష్ యాదవ్,మేకల భగవాన్ రెడ్డి,ఇతర పెద్దలు బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో జయగిరి గ్రామ,అధ్యక్షుడు పంజల కుమారస్వామి,పెంబర్తి గ్రామ అధ్యక్షుడు, కొయ్యడా గోపి, గంటూర్ పల్లి అధ్యక్షుడు జన్నోజు రవీంద్ర చారి ముఖ్య నాయకులు మాజీ సర్పంచ్ ఊట్కూరి సారయ్య,మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, మహేందర్ రెడ్డి, సమ్మిరెడ్డి,మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవికి వన్నెతెచ్చిన ప్రీతం



**-ఎస్సీ సెల్ హనుమకొండ చైర్మన్ గొర్రె మహేందర్ ...**

**హనుమకొండ జులై 09(మనవార్త ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవికి వన్నెతెచ్చిన వ్యక్తి నాగరిగారి ప్రీతం అని హనుమకొండ ఎస్సీ విభాగం చైర్మన్ గొర్రె మహేందర్ అన్నారు.ప్రీతం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి భాద్యతలు చేపట్టి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా బుధవారం హనుమకొండలో మహేందర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కులో భాగంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టి మొదటి సంవత్సరం పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి పథంలో నడిపేందుకు చైర్మన్ నాగరిగారి ప్రీతం కృషి అభినందనీయమని తెలిపారు.ప్రీతం భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆశిస్తున్నట్లు మహేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు రాజభద్రయ్య ,ఎస్సీ సెల్ నాయకులు నందిపాక భాస్కర్, ఎర్ర ప్రకాష్, బొడ్డు ప్రసాద్,నాత్తి కొర్నేలు, రాజయ్య,వినయ్,ప్రకాష్, కొయ్యడ విజయ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులపర్యటనను విజయవంతంచేయాలి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...



**జులై 9 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం లో ఈ నెల 11న రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహకోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, పార్లమెంటు సభ్యుడు మల్లురవి రూ. 189 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేయనున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు, నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారుబుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కొత్త గేట్ నుండి కల్వకుర్తి పట్టణానికి నాలుగు వరుసల రహదారి, పట్టణంలో వంద పడకల ఆసుపత్రి, వెల్దండ నుండి సిరసనగండ్లకు, కొత్త తండా నుంచి తలకొండపల్లి మార్గంలో రెండు వరసల రోడ్ల నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మాడుగుల మండలంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేసి 220 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.అదే విధంగా పట్టణంలో మహిళా సంఘాలకు బ్యాంకు నుండి ఆరు కోట్ల రుణాలను అందజేసే కార్యక్రమాలు ఉంటాయని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కోరారు.

# క్రీడాకారులను ప్రోత్సహించడమే ధ్యేయం..



**-సీనియర్ క్రీడాకారుడు గడ్డమీది శ్రీనివాస్..**

**ఇల్లంతకుంట జూలై 09 (మన వార్తా ప్రతినిధి):**గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ప్రోత్సహించడమే తన ఉద్దేశమని గ్రామ సీనియర్ క్రీడాకారుడు తెలిపారు.ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో ఆదర్శ పాఠశాలలో క్రీడలను ప్రోత్సహించాలని క్రీడాకారులు మన పాఠశాలకు ఉన్నత స్థాయిలో పేరు తేవాలని రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు గడ్డమీది శ్రీనివాస్ బుధవారం రోజున విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు కాకుండా మరే సహాయం కావాలన్న నేను ముందుంట అని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ వారి చేతుల మీదుగా క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం ఎస్సై మాట్లాడుతూ పిల్లలకు క్రీడాలతో మానసిక ఉల్లాసం తో పాటు మంచి భవిష్యత్ ఉంటుంది అని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్,వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్,పిటి మామిడి శ్రీనివాస్ గారు,ఉపాధ్యాయులు,గుండా పర్శరాం,బొల్లం రవి,నాగుల సాయి ప్రసాద్,గుడిసె శేఖర్,జెట్టి అజయ్,గుడిసె అభి,పల్లె వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల పదార్థాలపై అవగాహన సదస్సు



**హనుమకొండ జూలై09(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ నైమ్ నగర్ బుధవారం వాగ్దేవి ఫార్మసీ కాలేజ్ లో ఆంటీ డ్రగ్స్ పై జాగృతి కళాబృందం తో ఎస్సై పరశురాములు హనుమకొండ డబ్ల్యూ ఏ ఎస్ ఐ లక్ష్మి మరియు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కళాబృందం సిబ్బంది మత్తుపదార్థాలకు యువత అలవాటు పడితే కలిగే అనర్థాల గురించి పాటలు నాటకాల చేసి వారికి అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చదువులో రాణించి భవిష్యత్తులో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు.

# ధనసరి అనసూయ మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



**వాజేడు జులై 9**

ములుగు జిల్లా వాజేడు మండలంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) 54వ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఎస్సి హాస్టల్లోని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి సీతక్క నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తమ సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన తెలిపారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దాట్ల సీతారామరాజు,నాగారం మాజీ సర్పంచ్ తలడి ఆదినారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కే కాజావలి, ఎస్కే షబ్బీర్ పాషా, అనుముల సంజీవ్,చెన్నం శ్రీను గుద్దేటి,ఏసు తదితరులు పాల్గొన్నారు.

# కేశవపట్నం ఎస్సీ హాస్టల్లో తనిఖీ చేసిన వైద్యాధికారి



**శశంకరపట్నం:జూలై09(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కేశవపట్నం సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ ను బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి శ్రావణ్ కుమార్ అకస్మికంగా తనిఖీ చేశారు.హాస్టల్ లో విద్యార్థులకు వండిస్తున్న కూరగాయలను పరిశీలించారు.కుళ్ళిపోయిన టమాటలు ఉన్నట్లు గుర్తించారు.హాస్టల్ పరిసరాలలో వర్షం నీరు నిలిచి దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని వైద్యాధికారి తెలిపారు.హాస్టల్ చుట్టూ చెట్లు పెరిగి విషపురుగులకు నిలయంగా మారుతుందని వైద్యాధికారి ఆరోపించారు.హాస్టల్లో వార్డెన్ లేకపోవడంతో ఆయనతో ఫోన్లో మాట్లాడారు.హాస్టల్ లో వసతులపై, మెనుపై జిల్లా కలెక్టర్ కు నివేదించనున్నట్లు వైద్యాధికారి తెలిపారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లిపై అనుచిత వాక్యాలు చేస్తే ఖబర్దార్..



**-రాసలీలల రసమయి పోస్టర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు..**

**ఇల్లంతకుంట జులై 09 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని మంగళవారం రోజున మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మీద గుండ్లపల్లి నుండి పొత్తూరు రోడ్ కు సంబంధించి పోస్టర్ ఆవిష్కరించిన దానికి నిరసనగా బుధవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మీద రాసలీలల రసమయి పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి ఊట్కూరి వెంకట రమణా రెడ్డి,రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ యువజన నాయకుడు ఎం.రాజు మాట్లాడుతూ మీ బీ.ఆర్.ఎస్ ప్రభుత్వంలో రోడ్ పనులు మొదలు కాకముందే కమిషన్ లు తీసుకున్నది మీరు ఈ రోజు ముసలి కన్నీరు కరుస్తున్నది మీరు మా కవ్వంపల్లి గన్నేరువరం మండలం లోని ముఖ్య నాయకులను తీసుకొని ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క వారి దగ్గరకి వెళ్లి స్పష్టమైన హామీ తీసుకోవడం జరిగింది. ఈ రోజు పనులు మొదలయ్యాయి.కావున మా కవ్వంపల్లి మీద మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు మామిడి నరేష్,మండల మార్కెట్ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,సీనియర్ నాయకులు గౌడుగు నర్సయ్య,నవీన్ రెడ్డి,ఎలుక స్వామి,కూనబోయిన బాలరాజు,ఒగ్గు రమేష్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రోజు సంతోష్,శ్రీనివాస్,అనిల్,విజయ్,యువజన కాంగ్రెస్ నాయకులు నిఖిల్,శివరాం,నాగరాజు,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవతరగతి విద్యార్థులకు సైకిల్లు..



**జమ్మికుంట, జులై 09( మన వార్త ప్రతినిధి):**

కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని 20,000 వేల మంది విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేస్తున్న సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్యను బుదవారం జమ్మికుంట మండల విద్యాశాఖాధికారి హేమలత ని కలిసి తెలుసుకున్నట్లు బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు చెప్పారు. స్థానిక ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలోని విద్యార్థులతో సైకిల్ పంపిణీ గురించి మాట్లాడుతూ మధ్యతరగతి, పేద తరగతి కుటుంబాలకు చెందిన పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, వారికి రవాణా సౌకర్యాలు ఉండవని దానిని గుర్తించిన బండి సంజయ్ విద్యార్థులు పాఠశాలకు సమయానికి వచ్చి చదువుకొని, పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని, నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి సమాజంలో ఉన్నతమైన స్థానానికి ఎదగాలనే ఉద్దేశంతో సంజయ్ ప్రతి అమ్మాయి, అబ్బాయిలకు సైకిల్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బచ్చు శివన్న, మోతె స్వామి, కైలాసకొటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, యాంసాని సమ్మయ్య, గట్టు రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి






**- వి వో ఏ మొకానపెల్లి అంజలి-దేవరాజు...**

**చందుర్తి మండలం జూలై 09 ( మన వార్త ప్రతినిధి)**

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఇందిరా మహిళ శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కిష్టంపేట వి వో ఏ మొకానపెల్లి అంజలి-దేవరాజు అన్నారు. ప్రభుత్వాలు మహిళల ఆర్థిక స్వావలంబనకు అనేక పథకాలు తీసుకొచ్చిందని, స్వయం ఉపాధి, బ్యాంకు లింకేజి రుణాలు, వడ్డీ లేని రాయితీ రుణాలు, ఆర్టీసీ బస్సు ల కోసం పెట్టుబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల మరమ్మతు చేయడంతో పాటు పలు కార్యక్రమాలు మహిళల ద్వారానే చేపడుతుందన్నారు. ఈ అవకాశాలు వినియోగించుకోని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమం లో కిష్టంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్శరాములు,వి వో అధ్యక్షురాలు ఉగిలే జోష్ణ-ప్రభాకర్, గ్రామ మహిళా సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

## కర్నాల్ పల్లి సాయి మందిరంలో గురుపౌర్ణమి ప్రత్యేక పూజలు




**చేగుంట, జూలై 7(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

ఈనెల 10న కర్నాల్పల్లి లోని శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు అంబటి ఆంజనే యులు, చైర్మన్ బచ్చు రమేశు ప్తా తెలిపారు. చేగుంట మండలంలోని కర్నాల్పల్లి షిర్డీ సాయిబాబా ఆలయంలో ఉదయం సాయినాథుడికి మహాభిషేకం, ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజలు, తీర్థ ప్రసాద వితరణ, మహా హారతి, అన్నదాన కార్యక్రమం వంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## గురు పౌర్ణమి సందర్భంగా మనవార్త ప్రత్యేక కథనం

# గురువు చెరుకు మహేశ్వర్ శర్మ మదిలోని మాట



**-గురువు మానవ జీవితంలో వెలుగు...**

**-విద్యార్థి వెలుగే గురువు జీవిత లక్ష్యం...**

**జగిత్యాల, జులై 9( మన వార్త ప్రతినిధి సాకేత)**

మానవ జీవితంలో వెలుగులు పంచే గురువులను, ఉపాధ్యాయులను, పెద్దలను పూజించే రోజును గురుపౌర్ణమి అంటారని, హిందువులు ప్రతి సంవత్సరం ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున గురుపౌర్ణమి జరుపుకుంటారని రాయికల్ పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ తెలిపారు. హైందవ సంస్కృతి సంప్రదాయాలలో ఆషాఢమాసం శుక్ల పక్షంలో పౌర్ణమి రోజున గురుపూజోత్సవం జరిపి గురువులకు కానుకలు బహుమతులు సమర్పించి వారిని సత్కరించి వారి ఆశీర్వాదములు తీసుకోవడం అనాదిగా వస్తున్న ఆచారమని ఆయన అన్నారు. వేదాలు, పురాణాలను అనుసరించిగురువులు వారి వారి శిష్యులకు బోధించే లక్షణాలను పరిగణనలోకి తీసుకొని హిందూ సాంప్రదాయం ప్రకారం గురువులను ఆధ్యాత్మిక గురువులు,సూచక గురువులు,వేద గురువులు,నిషిద్ధగురువులు,కామ్యక గురువులు,భోధక గురువులు,నాద గురువులు,చాయానిది గురువులు,పరమ గురువులు, చందన గురువులు, క్రౌంచక గురువులు,వాచక గురువులు, కారణ గురువులు,సద్గురువులు, నిజ గురువులుగా విభజన చేశారని చెరుకు మహేశ్వర శర్మ వివరించారు. గురు స్థానం పరమ పవిత్రమైనది. మనలను అజ్ఞానపు చీకటి నుండి జ్ఞానమనే వెలుగులోకి నాలుగు వైపులకు నడిపించే శక్తి ఒక గురువుకే వుందని. అటువంటి గురువును పూజించడం మన సాంప్రదాయమని అన్నారు .గొప్పదైన గురువు కృప అందరికీ దొరకాలని కోరుకుంటూ ఎవరికి వారు వారి గురువుకు నమస్కారము చేసి గౌరవించాలని చెరుకు మహేశ్వర శర్మ సూచించారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం




**-సిఐటియూ వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు...**

**పెబ్బేరు.జూలై09 (మన వార్త ప్రతినిధి)**

జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పెబ్బేరు మండల కేంద్రంలో సుభాష్ చౌరస్తా నుంచి మార్కెట్ యార్డ్ వరకు ప్రదర్శనగా వెళ్లి అక్కడ సభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియూ వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ...కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ట్రేడ్ యూనియన్స్ పిలుపునిచ్చాయి. ఈ సమ్మెను పెబ్బేరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగిందనికేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులను బానిసత్వంలోకి నెట్టే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల మెడకు ఉరితాలుగా బిగించారన్నారు. పెట్టుబడుదారులకు అనుకూలంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రోజుకు 12 గంటల పని దినాన్ని అమలు చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అర్హులైన కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ధరలను అదుపు చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పే విధంగా నేషనల్ మానిటర్ పైపులైజేషన్ ఎన్ఎంపి పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. యువతకు ఉపాధి చూపడంలో మోడీ ప్రభుత్వం విఫలం అవడంతో పాటు ఉన్న ఉద్యోగాలకు కూడా మోడీ ప్రభుత్వం ఊడగొడుతుందని ఎద్దేవా చేశారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేసి. సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పించి రోజుకి 600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం రైతాంగ హక్కుల కోసం ఉపాధి హామీ కూలీల డిమాండ్ల సాధన కోసం యువతకు ఉపాధి ఉద్యోగాల సదనకై సాగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. టియూసిఐ జిల్లా నాయకులు శీను ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎండి పెద్దకాజా సిఐటియు నాయకులు ఊసన్న అనీఫ్ అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి రాధా నాయకులు రాజేశ్వరి రాములు మన్నెం చెన్నమ్మ ఈశ్వరమ్మ నరసమ్మ నారాయణ రాములు తదితరులు పాల్గొన్నారు

## 15 కిలోల గంజాయి పట్టివేత నలుగురు అరెస్టు..




**జమ్మికుంట, జులై 09( మన వార్త ప్రతినిధి):** గంజాయి విక్రయానికి వచ్చిన నలుగురు యువకులను అదుపులోని తీసుకొని అరెస్టు చేసి రియాండ్ కు పంపించినట్లు,15 కీలలో గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జమ్మికుంట పొలిస్ స్టేషన్లో సీఐ రామకృష్ణ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హుజూరాబాద్ డివిజన్ ఏసిపి మాధవి వివరాలు వెల్లడించారు. నిషేధిత గంజాయి విక్రయానికి తెచ్చి నలుగురు యువకులను అమ్మడానికి సిద్ధంగా ఉన్నారని పక్కా సమాచారంతో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా మంగళవారం సాయంత్రం పట్టంలోని ఎఫ్ సీఐ దగ్గర పోలీసులను చూసి యువకులు పరిగెత్తుతుండగా పట్టుకొని విచారించి అదుపులోకి తీసుకుని గంజాయిని,రెండు ద్విచక్ర వాహనాలను, సెల్ ఫోన్ల స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. గంజాయి విలువ రూ 3.75 లక్షలు వుంటుందని తెలిపారు. అరెస్టు అయిన వారిలో కమలపూర్ మండలం భీంపెల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీ (21), వేములవాడ మండలం వావిలాల పల్లకి చెందిన పాశం తరుణ్ (25), తీగలగుట్టపల్లి కి చెందిన జంగం శశి ప్రీతం (24), బంటి పూర్ణ చందర్(23) ఉన్నారని చెప్పారు. గంజాయి మహమ్మారి కి బానిసై బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. గంజాయి వంటి నిషేధిత వస్తువులను అమ్మినా, కొన్నా చట్టపరంగా చర్యలు తీసుకోవడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, హెడ్ కానిస్టేబుల్ యాకూబ్,సిబ్బంది వున్నారు.

## కురుమనగర్ కాలనీలో 20న బోనాల పండుగ...



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 9, మనవార్త.**

శ్రీ బంగారు మైసమ్మ కురుమనగర్ కాలని వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాల జాతర జులై 20న ఆదివారం నాడు జరుపుకునుటకు పెద్దలు బంగారు మైసమ్మ ఆలయ చైర్మన్ నోముల మైసయ్య, ఆంజనేయులు, యాదగిరి, నర్సయ్య, భద్రయ్య,రాములు, రమేశ్, సోమయ్య, మల్లేశ్, అయల్య, లక్ష్మీ నర్సింహ కాలనీ, ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్,శ్రీధర్, మురళి, నర్సింహులు అందరు కలిసి నిర్ణయించడం జరిగింది. కాలనీ వాసులు అందరూ సంతోషంగా ప్రశాంత వాతావరణంలో బోనాల పండుగ జరుపుకోవాలని కోరారు.